అనుదినం... జనస్వరం
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
08 పేజీలు | శుక్రవారం 19 మే 2023 | www.navatelangana.com

అమరవీరుల త్యాగం శిరస్మణీయం

- సీపీఐ(ఎం)కు బలమైన కేంద్రం భద్రాచలం
- అమరుల ఆశయాలు సాదిద్ధాం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 9 మండలాలతో చాలా పెద్ద నియోజకవర్గంగా ఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చాలా కాలం ఈ ప్రాంతం మొత్తం కూడా వెనుకబడిన ప్రాంతంగా ఉండేది. ఈ పరిస్థితిలో 1978లో సిపిఎం మొదటిసారి అసెంబ్లీ ఎన్నికలలో ముర్ల యర్రయ్యరెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో వరుసగా 8సార్లు సీపీఐ(ఎం) అభ్యర్థులు కుంజా బుజ్జి, సున్నం రాజయ్య విజయం సాధించారు. ఈ విజయం ఒక్క రోజుతో వచ్చినది కాదు. దీని వెనుక అనేకమంది అమరులు తమ ప్రాణ త్యాగాలు కూడా ఉన్నాయి. కుంజా బుజ్జి మూడవసారి 1995లో నియోజకవర్గ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 40 వేల మెజార్టీని సాధించారు. ఇదే క్రమంలో 2004లో భద్రాచల నియోజకవర్గ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ మిడియం బాబురావు 50వేల పైచిలుకు మెజారిటీతో ఎంపీగా గెలిచారు. ఈ విధంగా సిపిఎం ఇన్నిసార్లు గెలువడానికి ఇక్కడ పార్టీ బలోపేతంగా ఉండటానికి కారణమైనటువంటి అమరుల గురించి ఈ సందర్భంగా మనం ప్రస్తావించవలసిన అవసరం ఉన్నది.



ముఖ్యంగా ఆనాడు భద్రాచలం నియోజకవర్గం డివిజన్ కార్యదర్శిగా ఉన్నటువంటి బండారు చందర్ రావు, సీనియర్ నాయకులుగా ఉన్నటువంటి టివీఆర్ చంద్రం, దుమ్ముగూడెం మండలం ప్రాంతంలో బలమైన నాయకుడిగా ఉన్నటువంటి యలమంచి సీతారామయ్య, చింతూరు మండలంలో బలమైన పార్టీ నిర్మించినటువంటి బత్తుల భీష్మ రావు, ఆ ప్రాంతం నుండి వచ్చిన మరో నాయకులు శ్యామల వెంకట రెడ్డి, మరొక నాయకులు పులి రామయ్య, చర్ల ప్రాంతం నుంచి డివిజన్ కార్యదర్శిగా పనిచేసిన బిఎస్ రామయ్య, వెంకటాపురం మండలంలో పార్టీ నిర్మాణంలో ముఖ్యమైనటువంటి జ్ఞానం సారయ్య ఆ తరువాత కాలంలో ప్రజాప్రతినిధులుగా ఎమ్మెల్యేలుగా ఎంతో పేరు ప్రతిష్టలు గడించినటువంటి కుంజా బొజ్జి, సున్నం రాజయ్య లాంటి నాయకులు వారి త్యాగాలతో నిర్మించినది భద్రాచలం నియోజకవర్గ.

మిగతా 3లో...

అడవి బిడ్డల కోసం యోధుల పోరాటం

బండారు రవికుమార్, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు



ఫ్యూడల్ ప్రభుత్వాలు గిరిజనుల హక్కులను కాలరాస్తూ...వారి జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తున్న రోజులవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భద్రాచలం ఏజెన్సీ పరిధిలోవెట్టిచాకిరి, భూస్వాముల దోపిడీ యథేచ్ఛగా సాగుతుండేది. విద్యా, వైద్యం, విద్యుత్...ఇలా కనీస వసతులకు నోచుకోకుండా ఏజెన్సీ పరిధిలోని జనం అల్లాడుతుండేవారు. అలాంటి సమయంలోనే 1951-52 కాలంలో మన్నెంలో మార్క్సిస్టు పార్టీ ఎర్రజెండా రెపరెపలాడింది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట దళాలు కూనవరం, వీఆర్‌పురం ప్రాంతానికి వచ్చిన సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ తొలిశాఖ ఏర్పడింది. టీవీఆర్ చంద్రం, సింగు జగన్నాథం, గర్నెటి సుబ్బారావు, కుంజా బజ్జి, ఉప్పు సూర్యనారాయణ, మహ్మద్ తహశీల్, మార్త శ్రీరాంమూర్తి తదితరులు సభ్యులుగా ఉన్నారు. బండారు చందర్‌రావు, సూర్యనారాయణ, శ్రీరాంమ్మూర్తి భద్రాచలం ఎల్‌టీడీ పొగాకు కంపెనీలో కార్మికులుగా చేరి అందులో కార్మికులకు సంఘం ఏర్పాటు చేశారు. వాటి ద్వారా కమ్యూనిస్టు పార్టీ తొలిశాఖను భద్రాచలంలో నెలకొల్పారు. ఆశాఖలో బండారు చందర్‌రావు, బీఎస్ రామయ్య, బండారు సూర్యనారాయణ, బండారు శ్రీరాంమ్మూర్తి, కొంగా సూర్యం, బండారి పుల్లమ్మ షేక్ మహబూబ్, ఏటకాని రాజు, బి.భూపతిరావు, చీపురు తిరుపతయ్య, రాచర్ల రామకృష్ణ, కర్ని పకీరు సభ్యులుగా ఉన్నారు. వీరికి యలమంచిలి సీతారామయ్య జత కలిశారు. అలా భద్రాచలం, కూనవరం కేంద్రంగా ఏర్పడిన శాఖలు సమన్వయంతో పనిచేసి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి పునాదులు వేశారు. వెట్టిచాకిరి, మేకలపుల్లరి, దోపిడీకి వ్యతిరేకంగా గిరిజనులను సమీకరించి పోరాటాలు చేశారు. ఈ పోరాటాల ఫలితంగానే గిరిజన కార్పొరేషన్ ఆధ్వర్యంలో అటవీ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రం ఏర్పాటైంది. తునికాకు ఉద్యమం, గిరిజన భూముల రీసర్వే, సాగుభూముల హక్కులు, భూముల సెటిల్‌మెంట్లు తదితర పోరాటాలన్నీ కమ్యూనిస్టు పోరాట ఫలితమే.

1964లో సీపీఐ(ఎం) ఆవిర్భావం...

1964లో సీపీఐ(ఎం) ఆవిర్భావంతో ఉద్యమం కొత్తపుంతలు తొక్కింది. బండారు చంద్రరావు, టీవీఆర్ చంద్రం, కుంజా బజ్జి, యలమంచిలి సీతారామయ్య, బీఎస్ రామయ్య, బొప్పెన భీమయ్య సహా ప్రముఖ నాయకులందరూ సీపీఐ(ఎం) విధానాల వైపు నిలబడ్డారు. ప్రభుత్వ నిర్బంధాలను, కాంగ్రెస్ భూస్వాముల దౌర్జన్యాలను ప్రతిఘటిస్తూ మార్క్సిస్టు పార్టీ ఉద్యమాలు నిర్వహించింది. 1979 ప్రాంతం నుంచి నక్సలైట్ల దాడులు ప్రారంభమయ్యాయి. 1985 నవంబర్ 5న పార్టీ అగ్రనేతలుగా ఉన్న బండారు చంద్రరావు, బత్తుల భీష్మారావులను జీడిగుప్ప వద్ద నక్సలైట్లు కిరాతకంగా చంపారు. వీరి హత్యకు నిరసనగా గిరిజనులు విల్లంబులు చేతబట్టి పెద్దపెద్ద ర్యాలీలు నిర్వహించారు. ఈ విల్లంబుల దాడిలో ఓ నక్సలైట్ కూడా చనిపోయాడు. 1986లో పార్టీ సానుభూతిపరుడు మడివి మాకయ్యను, 1988లో పులి రామయ్యను, 1996 పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు శ్యామల వెంకటరెడ్డిని...ఇలా ఎంతో మందిని పొట్టనపెట్టుకున్నారు. 1998-2002 మధ్య కాలంలో డివిజన్ ముఖ్యనాయకత్వాన్ని మొత్తం చంపుతామని బహిరంగంగానే ప్రకటించారు. ఓవైపు నక్సలైట్లు, ఇంకో వైపు ప్రభుత్వం, మరోవైపు కాంగ్రెస్ భూస్వాములతో సీపీఐ(ఎం) నిరంతర పోరాటాలు చేసింది. 1990 దశకంలో కూలీభూమి పోరాటాలు, 2000లో విద్యుత్ చార్జిల ఉద్యమం, 2006-07లో పోలవరం వ్యతిరేక పోరాటం, ఇళ్ల స్థలాలు, పోడు ఉద్యమాలు ఇలా ఎన్నో పోరాటాలకు సీపీఐ(ఎం) నాయకత్వం వహించింది. ప్రజల ఆదరాభిమానాలు చూరగొంది. ఈ క్రమంలోనే మర్ల యర్రయ్యరెడ్డి రెండు సార్లు, కుంజా బజ్జి మూడుసార్లు, సున్నం రాజయ్య మూడు సార్లు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. డాక్టర్ మిడియం బాబూరావు ఎంపీగా ఎన్నికయ్యారు. ప్రజా వ్యతిరేక విధానాలపై అసెంబ్లీ, పార్లమెంట్ల సాక్షిగా వాణి వినిపించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనా అత్యంత నిరాడంబరంగా జీవితాన్ని సాగించిన కుంజా బజ్జి మరణం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు, ఏజెన్సీ ప్రజలకు తీరనిలోటు. ఆ మహనీయునికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నాను. ప్రజా ఉద్యమంలో అసువులు బాసిన మార్క్సిస్టు మన్నెం వీరులందరికీ రెడ్ సెల్యూట్.

మన్నెం సుందరయ్య కుంజా బొజ్జి

పి.సోమయ్య, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మార్క్సిజమే ఊపిరిగా బతికిన మన్నెం నేత కుంజా బొజ్జి. భద్రాచలం ఏజెన్సీలో ఆదివాసీ ఉద్యమాన్ని నడిపిన కుంజా బొజ్జిని మన్నెం సుందరయ్యగా అభివర్ణిస్తారు. మావోయిస్టు పార్టీ విస్తరణకు అవరోధంగా మారిన కుంజా బొజ్జిని ఓ సందర్భంలో అంత:మొందించాలని నక్సల్స్ ప్రయత్నించారు. వీఆర్‌పురం మండలం హరివెంకన్నపురంలో ఇంట్లో నిద్రిస్తున్న బొజ్జిని నిద్రలేపి గ్రామ కూడలికి తీసుకొచ్చారు. గుండెపై తుపాకి పెట్టి 'నిన్ను చంపేస్తే గానీ మా పార్టీ విస్తరించదు..' అని హెచ్చరించిన సమయంలోనూ ఎంతో గుండెనిబ్బరాన్ని ప్రదర్శించిన ధైర్యశాలి బొజ్జి. 'నన్ను మీరు చంపితే మా పార్టీకి, వ్యక్తిగతంగా నాకు ఉపయోగం. ఊరూరా పదివేల ఎర్రజెండాలు, ఊరూరా నా స్థూపాలు వెలుస్తాయి' అంటూ చంపమని రొమ్ము చూపిన ధీశాలి ఆయన. ఆయన ధైర్యాన్ని చూసి...ఆయనపై ఆదివాసీ జనాభిమానాన్ని చూసి మావోయిస్టులు అక్కడి నుంచి జారుకుని వెళ్లారు. మరో సందర్భంలో 1985 ప్రాంతంలో చందరరావు, భీష్మారావులతో కలిసి కుంజా బొజ్జి, సున్నం రాజయ్య ఒకే వాహనంలో పయనిస్తున్నారు. ఆ సమయంలో చందరావు, భీష్మారావును మట్టుబెట్టాలని మావోయిస్టులు ప్రయత్నించారు. వాహనాన్ని జీడిగుప్ప వద్ద అడ్డుకున్నారు. మీలో చందరరావు, భీష్మారావులు ఎవరని తుపాకీ మడమతో ఎంత కొట్టినా 'మాలో ఆ పేర్లతో ఎవరూ లేరని' చెప్పారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మావోయిస్టుల ఏజెంట్ కేవీ రమణరావు సహాయంతో మావోయిస్టులు చందర్‌రావు, భీష్మారావులను చంపివేశారు. అటు నాటి పాలకవర్గాలు, ఇటు మావోయిస్టులను ఎదుర్కొంటూ ఆదివాసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలకభూమిక పోషించారు కుంజా బొజ్జి. స్వగ్రామం హరివెంకన్నపురం సర్పంచ్ మొదలు ఎమ్మెల్యే స్థాయికి ఎదిగినా ఏనాడూ కుంజా బొజ్జి తన నిరాడంబరత వీడలేదు. కనీసం ఆయనకు ద్విచక్ర వాహనం కూడా లేదు. ఎక్కడికెళ్లినా కాలి నడకనే. దూరభారం వెళ్లాల్సి వస్తే పార్టీ వాహనాన్ని వాడేవారు. అంతేకానీ ఆయనకంటూ సొంత వాహనం ఒక్కటీ లేదు. పాలకవర్గ ప్రజా వ్యతిరేక విధానాలను 20 ఏళ్లపాటు అసెంబ్లీలో ఎండగట్టారు. 1994లో ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసిన క్రమంలో నేను ఆ ఎన్నికల ఇన్‌చార్జిగా ఉన్నాను. నాటి కాంగ్రెస్ అభ్యర్థి కుంతనపల్లి రాజుపై బొజ్జి 40వేల పైచిలుకు ఓట్లతో గెలిచినప్పుడు...నాటి ఎన్నికల అధికారి, భద్రాచలం సబ్ కలెక్టర్ హరిప్రీత్‌సింగ్..బొజ్జికి విజేత పత్రం అందజేస్తూ అన్న మాటలు నాకిప్పటికీ చెవుల్లో తిరుగుతున్నాయి. 'కుంజా బొజ్జి గారి గెలుపు భద్రాచలం నియోజకవర్గ ప్రజల చైతన్యానికి నిదర్శనం' అన్నారు. అంతేకాదు బొజ్జి మంచి ఉపన్యాసకుడు. ఆయన ఉపన్యాసం వినేందుకు ఆదివాసి ప్రజలు చెవులు కోసుకునే వారు. ఆయన ఉపన్యాసంలో సందర్భోచిత ఛలోక్తులు, హాస్యం, సామెతలు చొప్పించేవారు. జనాన్ని ఉర్రూతలూగించేవారు. పెద్దగా చదువుకోకపోయినా ఆయన ఎంతో పరిణతితో జీవితాన్ని సాగించారు. నిస్వార్థ కమ్యూనిస్టు, ఆదర్శనాయకుడు, అన్నింటికీ మించి ఓ మంచి మనిషి. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయనో మచ్చలేని తెల్లని కాగితం. అటువంటి కుంజా బొజ్జిగారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి.

మన్నెంలో మార్క్సిస్ట్ వీరులు

బత్తుల హైమావతి, ఐద్వా రాష్ట్ర నాయకురాలు



1985 నవంబర్ ఉదయం 11 గంటల సమయంలో ఇంటికి కబురు వచ్చింది. పక్కింటి కామ్రేడ్ వచ్చి అమ్మా! ఏం చేస్తున్నారని పిలిచారు. ఏంటన్నయ్యా..!! అని అడిగాను. అమ్మా! భీష్మారావు, చంద్రారావు జీపుపై పీపుల్స్ వార్ దాడి చేశారట ఇప్పుడే పోలీస్ స్టేషన్ నుంచి కబురొచ్చింది అన్నారు. అంతే కళ్ళు గిర్రున తిరిగి అంతా చీకటనిపించింది. నవంబర్ 4వ తేది ఉదయం జీడిగుప్ప గ్రామంలో కరెంట్ పోల్స్ వేయలేదని, గ్రామాన్ని పరిశీలించడానికి ఎమ్మెల్యే కుంబొళ్ల, డివిజన్ నాయకులు కామ్రేడ్ చంద్రారావు, భీష్మారావు, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య మరికొంత మంది కార్యకర్తలు జీడిగుప్ప వెళ్ళారు. ఆ రోజంతా గ్రామంలో సమస్యలు తెలుసుకుని రాత్రి జీడిగుప్పలో నైట్ హాల్ట్ చేసి, ఉదయం తిరిగి భద్రాచలం బయలుదేరారు. గ్రామం దాటి అడవిలో కొంత దూరం రాగానే ఇద్దరు మహిళలు జీపు ఆపారు. మహిళలు కదా..! జీపు ఎక్కడం కోసం ఆపారని భావించి నాయకులు డ్రైవర్‌ను జీపు ఆపమన్నారు. అంతే పొదలమాటున ఉన్న పదిమంది మావోయిస్టులు వారిపైకి వచ్చారు. చందర్రావును, భీష్మారావును చెరోపక్కకు లాకెళ్లారు. బొజ్జిని, మిగతా కార్యకర్తల్ని రౌండప్ చేసి జీపు పక్కకు నిలబెట్టారు. అంతలో చంద్రారావు ఒకరం పోయినా.. ఒకరం బతకాలని భావించి భీష్మారావ్ నువ్వు తప్పుకో..! అని గట్టిగా అరిచారు. భీష్మారావును ఆరుగురు చేతులు విరిచి పట్టుకుని లాక్కెళ్ళారు. చేతులు గట్టిగా విదిలిస్తే ఆరుగురు పక్కకు పడిపోయారు. తప్పించుకుని వెళ్ళగలిగే అవకాశం, శక్తి వున్నా తోటి నాయకులు బందీలుగా వున్నారని గమనించి, ఆగిపోయి మమ్మల్ని చంపి మీరేమి సాధిస్తారని భీష్మారావు ప్రశ్నించారు. సమాధానం లేదు. ఇంతలో వెనక నిల్చున్న వ్యక్తి పదునైన గొడ్డలితో తలవెనుక గట్టిగా కొట్టాడు. మెదడులో గొడ్డలి దిగింది. ఆజానుబాహుడయిన మనిషి నేలకొరిగాడు. కింద పడిన తర్వాత కూడా ఎక్కడ లేస్తాడో అని చెట్టు వేర్లకు కాళ్ళు కట్టి చేతులపై ఇద్దరు నొక్కి పట్టి నిల్చోని, ఒక చెయ్యి, ఒక కాలు తెగేవరకు నరికారు. నరుకుతున్నప్పుడు కూడా మమ్మల్ని చంపి మీరేం సాధిస్తారు? అని భీష్మారావు ప్రశ్నించాడు. అప్పుడు కూడా ఏమీ చెప్పలేని సిద్ధాంతం అది. భీష్మారావుగారు అక్కడికక్కడే మృతిచెందారు. చంద్రారావు 30 రోజుల పాటు మృత్యువుతో పోరాడి ప్రాణాలొదిలారు. 15 రోజులు కోమాలో ఉన్నారు. స్పృహలో ఉన్నప్పుడు భీష్మారావు ఎక్కడ? ఎలా ఉన్నారు? అని అడిగేవాడు. అక్కడున్న వాళ్ళు భీష్మారావు ఆసుపత్రిలో కోలుకుంటున్నారని చెప్పారు. అలా ఒకరి కోసం ఒకరు ప్రాణాలను కూడా లెక్కచేయకుండా త్యాగాల సంప్రదాయాన్ని రుజువు చేశారు.

గిరిజనోద్యమాలు..

గిరిజన ప్రాంతాల్లో ఆ రోజుల్లో దోపిడీ వుంది. సంతల్లో, మధ్య దళారీలు వారి పంటలను మేకలు, గొర్రెలు, కోళ్ళు, మాంసం, రకరకాల అటవీ ఉత్పతులను కారుచౌకగా దోచుకునేవారు. ఆఖరుకు గిరిజన ఆడపిల్లల్ని సైతం లైంగికంగా ఉపయోగించుకునే వారు. ఈ దోపిడీలకు వ్యతిరేకంగా చింతూరు సెంటర్ పాయింట్‌గా సీపీఐ(ఎం) కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారు. దళారుల కాటాలను, తూనిక రాళ్ళను పరిశీలించేవారు. కేజీ కొంటే 7, 8 వందల గ్రాములు మాత్రమే వచ్చేది. గిరిజనుల వద్ద నుంచి దళారులు ధాన్యం తీసుకునేవాళ్ళు. కొలతకు ఉపయోగించే సేరు డబ్బాలలో పావుసేరు ఎక్కువగా పట్టేది. క్రమేపి గిరిజనులు తిరగబడి దళారులని నిలదీశారు. దోపిడీ కొంతవరకు అరికట్టారు. తమ పెత్తనానికి, దోపిడీకి ఆటంకంగా ఉన్న సీపీఐ (ఎం) లేకుండా చేయాలని తలచిన స్థానిక కాంగ్రెస్ పార్టీ దళారులు ఏకమయ్యారు. పీపుల్స్ వారితో కుమ్మక్కై చంద్రరావు, భీష్మారావును చంపించడానికి ప్లాన్ చేశారు.ం

దోపిడీకి వ్యతిరేకంగా...

ఆడపిల్లలపై లైంగిక దోపిడీకి వ్యతిరేకంగా గ్రామ పెద్దలను చైతన్య పరిచి, కుల పంచాయతీల ద్వారా ఆడపిల్లలను కామందులకు అప్పచెప్పటం తప్పని సీపీఐ(ఎం) వివరించేది. చట్టపరంగా వివాహాలు చేసుకుని పిల్లల్ని మీ బిడ్డలుగా స్వీకరించాలని లేనిపక్షంలో అత్యాచార కేసులు నమోదు చేయాలని సీపీఐ(ఎం) పోరాడింది. క్రమంగా ఆడపిల్లలు, కులపెద్దలు చైతన్యం పొందారు. ఫారెస్ట్ అధికారులు గిరిజనులను అడవుల్లో వెట్టిచాకిరీ చేయించేవారు. టింబర్ వర్కర్స్ యూనియన్ స్థాపించి ఫారెస్టు కార్మికులకు సీపీఐ(ఎం) వేతన నిర్ణయం సాధించింది. అంగన్ వాడీ వర్కర్లకు రూ.100 జీతం ఇచ్చి రోజంత పని చేయించేవారు. అంగన్ వాడీలకు వేతనాలు పెంచాలని, కార్మికులుగా గుర్తించాలనే నినాదంతో ఉద్యమం పుట్టింది. మిడ్ డే మీల్ వర్కర్ల సమస్యలపై కూడా డిమాండ్స్ రూపుదిద్దుకున్నాయి. గిరిజన ప్రాంతాల్లో విద్యా, వైద్యం మెరుగుపడేందుకు సీపీఐ (ఎం) నేతలు కృషి చేశారు.

అణచివేతతో ఎగిసిపడిన ఉద్యమాలు

రాజ్యహింస, స్త్రీలపై హింస, వ్యక్తి హింస ఆధిపత్య వర్గాల ప్రజాఉద్యమాలపై శతృహింస, ఇవన్నీ ఇచ్చిన అనుభవాన్ని ఒకసారి గుర్తుచేసుకుందాం. సూత్రబద్ధంగా 'ఉద్యమాలు నిర్మిస్తే సరైన ఫలితాలు వస్తాయి. మార్క్సిస్టు పార్టీ ఉద్యమాలకు ప్రాణాలు ఇచ్చింది. ఎన్నోరకాల దాడులు, దౌర్జన్యాలను భరించింది. ఆ స్ఫూర్తితోనే భద్రాచలంలో చంద్రరావు. భీష్మారావు, పులి రామయ్య, వెంకటరెడ్డి లాంటి ఎందరో అమరులను పీపుల్స్ వార్ హతమార్చినా ఉద్యమం ముందుకు నడిచింది. అమరుల కుటుంబాల నుంచే ఉద్యమ వారసులు ఎదిగారు. ప్రజల్ని మేల్కొల్పారు. పార్టీ జిల్లా, రాష్ట్ర కమిటీలు ప్రత్యేక శ్రద్ధపెట్టాయి. ప్రజల్లో విశ్వాసం పెరిగింది. పీపుల్స్ వార్ ను ఎదిరించారు. మార్క్సిస్టు పార్టీ ద్వారా మా సమస్యలు పరిష్కారమవుతున్నాయి. మా నాయకున్ని చంపి మీరు మా గిరిజనులకు నష్టం చేశారు. వ్యక్తిగత హింసావాదం పేరుతో ప్రజల్ని చంపడం ఎట్లా కరెక్ట్ అని నిలదీశారు. వారి గ్రామాలకు రావద్దన్నారు. ఏ గ్రామంలోకి వెళ్ళినా జనం ఇదే వాదన చేశారు. ప్రజలకు చెప్పడానికి పీపుల్స్ వార్ వద్ద సమాధానం లేదు. కొన్నేండ్లు గ్రామాల్లోకి రావడం మానేశారు. రాజ్యహింస ద్వారా ప్రభుత్వాలు ఏమీ చేయలేవని నమ్మే పీపుల్స్ వార్ గ్రూపులు (నేటి మావోయిస్టులు) తాము నిర్వహించే హింసద్వారా ఏమీ సాధించలేమని, పున:రాలో సమయం వచ్చింది.

భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత


- అమరజీవి యలమంచి సీతారామయ్య

నవతెలంగాణ-దుమ్ముగూడెం

బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారంలో నిర్విరామ పోరాటయోధుడు నిరంతరం ప్రజా సంక్షేమం కోసం ఆలోచిస్తూ ప్రజా పోరాటాల ద్వారా ఏజన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన అమరజీవి యలమంచి సీతారామయ్య మన నుంచి దూరమై దశాబ్దకాలం దాటింది. ఆ మహానాయకుడు మనమధ్య లేక పోయినా ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపోయేందుకు నేటికి పార్టీ నాయకులు నిర్విరామంగా కృషి చేస్తున్నారు. యలమంచి సీతారామయ్య పేరు చెబితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయన పేరు తెలియని రాజకీయ పార్టీల నాయకులు ఉండరు. మండల ప్రజలు ప్రేమగా వైఎస్, పెద్దాయనగా, అయ్యగారిగా పిలవబడే యలమంచి సీతారామయ్య ఏపిలోని గుంటూరు జిల్లా తెనాలి తాలూకా తురుమెళ్ల గ్రామంలో రత్తమ్మ, పున్నయ్య దంపతులకు 1923 సంవత్సరంలో మే 5వ తేదీన జన్మించారు. వీరిది ధనిక రైతు కుటుంబం. హైస్కూల్ విద్యను పూర్తి చేసి విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీలో 1947లో బీఏ డిగ్రీ పూర్తి చేశారు. ఆ సమయంలో స్టూడెంట్ ఫెడరేషన్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. 1947-1948 సంవత్సరంలో తన వాటాకు వచ్చిన భూమి అమ్మి వర్జీనియా పొగాకు వ్యాపారం నిమిత్తం భద్రాచలం డివిజన్‌కు వచ్చి ఆ తరువాత దుమ్ముగూడెం ప్రాంతంలో కొంత వ్యవశాయ భూమి కొనుగోలు చేసి రైతుగా స్థిర పడ్డారు. ఆ రోజుల్లో డిగ్రీ అంటే మంచి ఉన్నత చదువు. తనకు కావాలంటే మంచి ఆఫీసర్ ఉద్యోగం వస్తుంది. విలాసవంతమైన జీవితాన్ని అనుభవించే అవకాశం ఉన్నప్పటికీ త్యాగం చేశారు. మార్క్సిజాన్ని నమ్మారు. దోపిడీ లేని సమాజాన్ని నిర్మించే కృషిలో భాగస్వామి అయ్యారు. యలమంచి సీతారామయ్య, సుగుణాదేవిలకు ఏడుగురు సంతానం కాగా వీరిలో నలుగురు కుమారులు ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమారుడు యలమంచి రవికుమార్(పెద్దబాబు) సిపిఐ(ఎం) పార్టీలో వివిధ హోదాలో పని చేయడంతో పాటు డిసిసిబి చైర్మన్‌గా పని చేశారు. రెండవ కుమారుడు యలమంచి వేణుగోపాల్ గత ఆరు ఏండ్ల క్రితం వ్యవసాయ పొలంలోనే గుండె పోటుతో మృతి చెందారు. మూడవ కుమారుడు యలమంచి శ్రీనివాసరావు (శ్రీనుబాబు) సిపిఐ(ఎం) మండల పార్టీలో క్రియాశీలకంగా పని చేయడంతో పాటు రైతు సంఘం నాయకుడిగా సొసైటీ డైరెక్టర్ గా బాధ్యతల్లో ఉన్నారు. కాగా ఆయన యలమంచి సీతారామయ్య ట్రస్టు పేరిట అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నాలుగవ కుమారుడు వాసుబాబు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. రవికుమార్ పెద్ద కుమారుడు యలమంచి వంశీకృష్ణ తాతకు తగ్గ మనువడిగా పార్టీలో కీలకంగా పని చేస్తుంటాడు. వంశీ కృష్ణ సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడి బాధ్యతల్లో ఉన్నారు. యలమంచి సీతారామయ్య దర్మపత్ని సుగుణాదేవి వైస్‌కంటే ముందే మృతి చెందారు. దుమ్ముగూడెం ప్రాంతంలో పెత్తందారులు, వడ్డీవ్యాపారులు,పోలీస్, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ వారు గిరిజన ప్రజలను నిలువు దోపిడి చేస్తుంటే వైయస్ వాటిని చూసి చలించారు. తన వ్యవసాయ పనులు చూసుకుంటూనే గిరిజన గ్రామాల ప్రజలను సమీకరించి ఫారెస్టు, వడ్డీ వ్యాపారులు, పెత్తందారుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు పడిపారు. గ్రామాలకు రహదారి సౌకర్యం కూడా లేని ఆ రోజుల్లో వైఎస్ కాలినడక ద్వారా మండలంలో అన్ని గ్రామాలు తిరిగే వారు. గిరిజన గూడెల్లో వారు పోసే గంజి, జావ తాగుతూ వారితో మమేకంగా ఉండేవారు.

క్రమశిక్షణ వైయస్ సొంతం : అమరజీవి వైయస్ స్వతాహాగా ఉక్కు క్రమశిక్షణ పాటించేవారు. అనుకున్న సమయానికి అనుకున్న చోటికి చేరడం, అనుకున్న పని చేయడం ఆయనకు అలవాటు. కార్యకర్తలు ఎవరైనా క్రమశిక్షణ పాటించక పోతే గట్టిగా మందలించేవారు. వైఎస్ దగ్గరకు పంచాయితీ వెళ్లింది అంటే చాటు ఇతరులు కూడా న్యాయం జరుగుతుంది అనే ధైర్యం ఉండేది. వైయస్ తీర్పు న్యాయంగా ఉంటుంది. పార్టీ శ్రేణుల తప్పు చేశారని తెలిస్తే తనదైనశైలిలో మందలించేవారు. కమ్యూనిస్టులు నీతి, నిజాయితీగా జీవించాలి. మనం తప్పు చేస్తే వర్గ శత్రువులు మన తప్పులను ఎత్తి చూపిస్తారు. మనల్ని, మన ఉద్యమాన్ని దెబ్బ తీస్తారు జాగ్రత్త అంటూ హెచ్చరిక చేసేవారు.

ఎన్నో నిర్బంధాలు దాడులు : వైఎస్ తన రాజకీయ జీవితంలో ఎన్నో నిర్బంధాలు దాడులను ఎదుర్కొన్నారు. ఏనాడు నిర్బంధాలకు భయపడలేదు. ఆనాటి కాంగ్రెస్ నాయకులు జలగం వెంగళరావు ఉన్న సమయంలో కాంగ్రెస్ వాదులు 1971 జూన్ 26న దాడి చేసి హత్యాప్రయత్నం చేశారు. తన ఇంటికి వెళుతున్న సమయంలో దారి కాపు కాసి దాడి చేసన ఘటనలో తలకు గాయం అయింది. అయినా వైఎస్ చలించలేదు. కాంగ్రెస్ నాయకులు వచ్చి సమాధానం చెప్పాలంటూ దాడి జరిగిన చోటే కూర్చున్నారు. దాడిని ఖండిస్తూ జూన్ 29 న మూడు వేల మందితో భారీ ప్రదర్శన నిర్వహించారు. దీంతో దిగి వచ్చిన కాంగ్రెస్ నాయకులు తప్పు



అయిందంటూ వైఎస్‌కు క్షమాపణ చెప్పారు. 1989లో సంక్రాంతి పండుగ రోజున 25 మంది సాయుధ నక్సలైట్లు వైఎస్ ఇంటి పై దాడి చేశారు. ఆ రోజు వైఎస్ ఇంట్లో లేక పోవడం వలన కుటుంబ సభ్యులకు హెచ్చరికలు చేసి వెళ్లి పోయారు. వైఎస్‌కు ప్రజల్లో ఉన్న అభిమానాన్ని గుర్తించిన నక్సలైట్లు సైతం తమ పంథాను మార్చుకున్నారు. 60 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మంచి నాయకుడిగా గుర్తింపు వచ్చినప్పటికి ఏనాడు గాడి తప్పక జీవింతాంతం కట్టుకున్న సిద్ధాంతం కోసం ఆదర్శ కమ్యూనిస్టుగానే తుది శ్వాస విడిచారు. రేపటి తరాలకు యలమంచి సీతారామయ్య ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు అనే చెప్పవచ్చు.

అమరవీరుల ఆశయాలు సాధిస్తాం

- మర్లపాటి రేణుక, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం ఏజెన్సీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మచ్చలేని మహా నాయకులు ఎర్ర జెండా ముద్దుబిడ్డలు కామ్రేడ్ బండారు చంద్రరావు, టీవీఆర్ చంద్రం, యలమంచి సీతారామయ్య, బత్తుల భీష్మారావు, శ్యామల వెంకటరెడ్డి, బిఎస్ రామయ్య, కుంజ బొజ్జి, సున్నం రాజయ్య, పులిరామయ్య, మడివి ముకయ్య, మడకం వెంకయ్య లాంటి ఎంతోమంది అమరవీరులు భద్రాచలం అభివృద్ధి కోసం గిరిజన గిరిజనేతర పేదల సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ భద్రాచలం అభివృద్ధికి బాటలు వేశారు. సిపిఎం పార్టీ ఎర్రజెండా నాయకత్వంలో వాజేడు నుంచి విఆర్ పురం వరకు భద్రాచలం టౌన్ కలుపుకొని 9 మండలాలలో విద్యా వైద్య సౌకర్యంతో పాటు మౌలిక వసతులు వ్యవసాయ అభివృద్ధి కోసం చెరువులు, చెక్ డ్యాములు రహదారుల అభివృద్ధి జరిగిందంటే దానికి కారణం ఆనాడు పనిచేసిన సిపిఎం అగ్ర నాయకులుగా ఉన్న ఈ అమరవీరు పోరాట ఫలితం. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన గ్రామాలలో ఎక్కడ జరగని అభివృద్ధి ఏజెన్సీలో జరగడానికి కారణం సిపిఎం ఎమ్మెల్యేలుగా కుంజా బుజ్జి, సున్నం రాజయ్య, అసెంబ్లీ లోపల బయట ఆనాడు అధికారంలో ఉన్న ప్రభుత్వాలతో చేసిన పోరాట ఫలితమే ఈ అభివృద్ధి. ప్రతి మారుమూల గ్రామానికి రాకపోకలు మొదలైన తరువాత తమ ఉనికికే ప్రమాదమని గ్రహించి ఇది చూడలేక ఓర్వలేని నక్సలైట్ నరహంతకులు సిపిఎం నాయకులకు ప్రాణాలు



తీస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా సరే ఎప్పుడు ఎక్కడ ఏ మాత్రం భయపడకుండా ప్రజా సమస్యలు ముఖ్యమని ఏజెన్సీ అభివృద్ధి కీలకమని మా ప్రాణాలు పోయినా పర్వాలేదు, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలని మొక్కవోని దీక్షతో పోరాడిన ఎర్రజెండా అమరవీరులకు డివిజన్ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారు. ఏదో ఒక రోజు తాము చనిపోతామని వారికి తెలిసిన, ఎక్కడ వెనకడుగు వేయకుండా ఏ మాత్రం భయపడకుండా గిరిజనులు పేదల కోసం మా ప్రాణాలైనా అర్పిస్తాము కానీ పోరాటాలు ఆపేది లేదని తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి పోరాడిన సిపిఎం అమరవీరులారా మీకు నా విప్లవ జోహార్లు. మీరిచ్చిన స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలను పోరాటాలను కొనసాగిస్తాం ఇవే మీకు మేము అందించే విప్లవ జోహార్లు.

అమరవీరుల త్యాగం శిరస్మణీయం

- ఎంబీ నర్సారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

భద్రాచలం నియోజకవర్గం బండారు చంద్రరావుతో నాకు వ్యక్తిగతంగా అంత పెద్ద పరిచయం లేకపోయినా వారు పార్టీ కోసం గిరిజనుల అభివృద్ధి కోసం చేసినటువంటి పోరాటం మరువలేనిది. టివిఆర్ చంద్రం కూనవరం మండలంలో మొట్టమొదటి శాఖ ఏర్పాటు చేసి అక్కడి నుండి పార్టీ అభివృద్ధి కోసం బీజాలు వేశారు. పార్టీ అవసరం కోసం భద్రాచలం మకాం మార్చి కొంతకాలం ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యతలు కూడా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా బాధ్యతలు కూడా నిర్వహించారని ఆ విధంగా నియోజకవర్గం లో పార్టీ బలోపేతం అవడానికి ఎంతో కృషి చేశారన్నారు.

దుమ్ముగూడెం, చర్ల మండలాల ప్రజలకు వైఎస్ అంటే తెలియని వాళ్ళు ఉండరు. యలమంచి సీతారామయ్య నిరంతరం ఆ ప్రాంతాలలోని గిరిజనులతో మమేకమవుతూ వారితో పాటే వారు తీసుకునే ఆహార పదార్థాలను తీసుకుంటూ వారి అలవాట్లకు కనుగుణంగా వారితో కలిసిపోయి, వారిని అభివృద్ధి చేయటం కోసం కృషి చేసేవారు. నడిచి లేదా సైకిల్ పై వెళుతూ నిరంతరం ప్రజలల్లోనే ఉండేవారు. చింతూరు విఆర్ పురం ప్రాంతాల్లో భత్తుల భీష్మారావు అంటే తెలియని వారు లేరనే చెప్పాలి. భీష్మ రావు చాలా డేరింగ్ డాషింగ్ గా ధైర్య సాహసాలు ప్రదర్శించే వారు. ఆ ప్రాంతంలో గిరిజనులకు ఏ ఫారెస్ట్ సమస్య వచ్చిన లేదా ఇతర కూలీల సమస్య వచ్చిన తనే స్వయంగా వెళ్లి పరిష్కరించే వారు. ఒకవైపు బండారు చంద్రరావుకి, భీష్మారావుకి, శ్యామల వెంకట రెడ్డికి మావోయిస్టుల నుంచి ముంపు పొంచి ఉన్నదని తెలిసిన ఏ మాత్రం లెక్కచేయకుండా నిరంతరం ఏజెన్సీ ప్రాంతాల్లోని గూడాలకు వెళ్తూ వాళ్ళ సమస్యల పరిష్కరించడానికి కృషి చేసేవారు. చివరకు విఆర్ పురం మండలం జీడి గుప్ప దగ్గర నక్సలైట్లు దారిగాసి హత్య చేసే ముందు కూడా ఏమాత్రం భయపడకుండా వారికి ఎదురు తిరిగి ప్రాణాలర్పించారు.

ఆ తర్వాత కాలంలో బండారు చంద్ర రావు, భీష్మారావు నక్సలైట్లతో హత్యగావించిన తరువాత నాయకత్వ లోపం గ్రహించి మారుమూల మల్లంపేట గ్రామంలో నివసిస్తున్నటువంటి శ్యామల వెంకట రెడ్డి తను బాధ్యతలు తీసుకొని డివిజన్ కేంద్రమైన భద్రాచలంలో ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారు. క్రమంలో గతంలో నక్సలైట్స్ నుంచి రెండుసార్లు దాడి జరిగినప్పుడు తప్పించుకొని ప్రాణాలు కాపాడుకున్నప్పటికీ వారి నుంచి ముప్పు ఉన్నదని తెలిసి కూడా ఏమాత్రం భయపడకుండా గ్రామాలు తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారు. ఆ క్రమంలో నెల్లిపాక కేంద్రంగా కూలి పోరాటాలు జరుగుతున్నప్పుడు అక్కడ ఉన్నటువంటి రైతాంగం వెంకట్ రెడ్డి మీద దాడి చేసి చంపాలని ప్రయత్నించిన ఏమాత్రం భయపడకుండా వారిని ఎదిరించి వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంచేదాకా వెనక్కి తగ్గలేదు. అదేవిధంగా భద్రాచలంలో ఒక ఉన్నత స్థాయి పోలీస్ అధికారి సామాన్యమైనటువంటి వ్యక్తిని కొట్టి హింసించినప్పుడు ఆయన ఆఫీస్ ఎదురుగానే ధర్నా చేసి అధికారులను ఛాలెంజ్ చేసినటువంటి వ్యక్తి శ్యామల వెంకట రెడ్డి. అదే కాకుండా కోయ భాష, గోత్తె భాష, హిందీ భాషలు నేర్చుకొని, వారి భాషలోనే వారు చెప్పేవి అర్థం చేసుకొని, కార్యకర్తలకు ఒక మొక్కవోని ధైర్యంగా ఉండేవారు. చివరకు నక్సలైట్లు చేతిలోనే అదే సొంత గ్రామం మల్లంపేటలో1996లో హత్యగావించబడ్డారు. వెంకటాపురం ప్రాంతంలో జ్ఞానం సారయ్య తను ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా కుటుంబ పోషణ ఇబ్బందుల్లో ఉన్నా కానీ ఏ మాత్రం లెక్కచేయకుండా పార్టీ అభివృద్ధి కోసం చనిపోయేవరకు కృషి చేశారన్నారు.

సింపుల్ సిటీకి మారు పేరు కుంజా బుజ్జి

చర్ల ప్రాంతంలో బీఎస్ రామయ్య తన ఉద్యోగాన్ని వదులుకొని కూడా పార్టీ కోసం కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న సరే లెక్కచేయకుండా చివరి వరకు పార్టీ అభివృద్ధి



కోసం పని చేశారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన కుంజా బుజ్జి అతి సామాన్య జీవితం గడుపుతూ నిరంతరం ప్రజల్లో ఉంటూ తనకు ప్రభుత్వం ఇచ్చే వేతనాన్ని కూడా పార్టీకి ఇస్తూ తన కుటుంబ అవసరాలకు కావలసిన వరకే తీసుకొని ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ ఒక గడ్డి ఇంట్లో ఉంటూ సింపుల్ సిటీకే మారుపేరుగా నడిచి లేదా మోటార్ సైకిల్ పై తిరుగుతూ పార్టీ వాహనంపై ప్రజల దగ్గరికి వెళుతూ నిరంతరం ప్రజా, కార్మికులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజల సమస్యలపై అసెంబ్లీలో కొట్లాడేవారు. చివరి వరకూ అతి సామాన్య జీవితాన్ని గడిపారు.

అసెంబ్లీలో ఒకే ఒక ఎర్రజెండా ఎమ్మెల్యే సున్నం రాజయ్య

సున్నం రాజయ్య మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తనకున్న 15 ఎకరాల పొలాన్ని కూడా స్థానిక అవసరాలైనటువంటి స్కూలు, హాస్టల్ నిర్మాణానికి దానం చేశారు. గిరిజన విద్యార్థులు చదువుకుంటే బాగుపడతారనే సదుద్దేశంతో గిరిజన ప్రాంతంలోకి స్కూల్స్ వస్తే అందరూ చదువుకుంటారనే ఆలోచనతో ఆ విధంగా కషి చేశారు. అసెంబ్లీలో ఒకే ఒక ఎర్రజెండా ఎమ్మెల్యేగా ఉన్నా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు, కార్మికులకు, ఉద్యోగులకు ఏకైక ప్రతినిధిగా పని చేశారు. చివరి వరకు నీతి నిజాయితీలకు విలువనిస్తూ నిరంతరం ప్రజల్లో ఉన్నారు. అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన ఈ అమరవీరులను ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

మున్సిపల్ చైర్ పర్సన్ లత

నవతెలంగాణ-మధిర

మధిర మున్సిపాలిటీ పరిధిలో 4వ వార్డు (ఇల్లేందులపాడు)లో కంటి వెలుగు కార్యక్రమంను గురువారం మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ హొదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ లు, మెప్మా ఆర్పీలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ







ఆదర్శనీయం వారి జీవితం..

- ప్రజల హృదయాల్లో నిలిచిన నేత కుంజా బొజ్జి

- మూడు సార్లు అసెంబ్లీకి వెళ్లినప్పటికీ.... కడవరకూ సాధారణ జీవితమే

- పార్టీ సిద్ధాంతాలను వదల కుండా ప్రజాజీవితంలో..

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

నవతెలంగాణ-కొత్తగూడెం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వరరామచంద్రపురం మండలంలోని అడవి వెంకన్న గూడెం గ్రామానికి చెందిన కుంజా బొజ్జి 1952లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. 1970లో వర రామచంద్రపురం మండలం రామవరం సర్పంచిగా తొలిసారిగా ఎన్నికల్లో పోటీ చేసి ఒక్క ఓటుతో ఓటమిపాలయ్యారు. ఏజెన్సీలో నిరుపేద గిరిజన, గిరిజనేతరుల సమస్యల పరిష్కారం కోసం, తునికాకు కార్మికుల కూలీ ధరల పెంపు కోసం పలు ప్రజా ఉద్యమాలు నిర్వహించారు. ఎప్పుడు పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి సల్పిన కుంజా బొజ్జిని ఏజెన్సీ సుందరయ్యగా పలువురు పిలుస్తారు. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1985లో సీపీఎం అభ్యర్థిగా బరిలో నిలిచి గెలిచారు. తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టారు. తెలుగుదేశం మద్దతుతో పోటీ చేసిన బొజ్జి 1989, 94లలో సైతం విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేశారు.

కుంజా బొజ్జి 1950లో సాయుధ తెలంగాణా పోరాటంలో గెరిల్లా దళాల కొరియర్‌గా పనిచేశాడు. సీపీఎం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై 1952లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించాడు. పార్టీ తరఫున అనేక పోరాటాలు చేశారు. అనేక పర్యాయాలు అరెస్టు అయి జైలు జీవితం గడిపారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన నేత ఆయన. ఆయన గ్రామానికి కనీసం బస్సు సౌకర్యం కూడా ఉండేది కాదు. అటువంటి గ్రామం నుంచి కాలినడకన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు కుంజా బొజ్జి. తరువాత సైకిల్ మీద తన ప్రయాణాలు సాగించేవారు. ఎంత దూరం అయినా ప్రజల కోసం సైకిల్ పైనే వెళ్లేవారు. ఈయనకు మావోయిస్టుల నుంచి ఎన్నో సార్లు బెదిరింపులు వచ్చేవి. కానీ, ఏనాడూ ఆ బెదిరింపులకు అయన లొంగలేదు. పార్టీ కోసం, ప్రజల కోసం అహర్నిశలూ శ్రమించారు. దీంతో ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారు.

ప్రజల్లో ఆయనకు ఉన్న నమ్మకంతోనే వరుసగా మూడుసార్లు భద్రాచలం నుంచి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. 1985-1999 వరకు మూడు సార్లు అధిక మెజారిటీతో గెలిచిన నేతగా ఆయనకు గుర్తింపు ఇచ్చారు. ప్రజలు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా సైకిల్ పైనే తన కార్యాలయానికి వెళ్లిన నాయకుడు కుంజా బొజ్జి. అంతంత మాత్రం ఆర్థిక స్థితిలోనూ ఆయన తనకున్నదానిని ప్రజల కోసమే ఖర్చు చేసేవారు.



మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా.....చివరి వరకు పూరిగుడిసె లోనే జీవనం సాగించిన ప్రజా నాయకుడు ఆయన. వయసు మీదపడినా తునికాకు సేకరిస్తూ జీవించారు. కుంజా బొజ్జి ఆయన భార్య మరణించడంతో ఒంటరి అయ్యారు. అప్పటి నుంచి ఆయన భద్రాచలంలో కూతురి ఇంటివద్ద ఉంటున్నారు. ఆయన ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న కొన్ని స్వచ్ఛంద సంస్థలు కొంత ఆర్థిక సాయం అందజేశాయి. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తన దగ్గరకు వచ్చిన ప్రజలకు ఏదో ఒక సహాయం చేయాలని పరితపించేవారు. అరుదైన నాయకుడిగా కుంజా బొజ్జి చరిత్రలో నిలిచిపోతారు. ఇప్పటి తరం నేతలకు ఆయన జీవితం ఆదర్శప్రాయం.

స్ఫూర్తిదాయకం బొజ్జి, రాజయ్య జీవితం

పోతినేని సుదర్శన్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



ఉద్యమమే ఊపిరిగా... ఆదర్శ ఎమ్మెల్యేలుగా కుంజా బొజ్జి, సున్నం రాజయ్య జీవితాన్ని సాగించారు. అడవి బిడ్డలకు అండగా నిలిచి అనేక పోరాటాలు నిర్మించారు. మన్నెంలో మార్క్సిజాన్ని బలోపేతం చేయడంలో తనవంతు పాత్ర పోషించారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనా అత్యంత నిరాడంబరంగా జీవితాన్ని సాగించారు. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని మన్నెంలో వ్యాప్తి చేయడానికి వీరు చూపించిన తెగువ...ప్రతి ఒక్క కార్యకర్తకు స్ఫూర్తిదాయకం. సీపీఐ(ఎం)కి రాజీనామా చేయాలని నాడు నక్సలైట్లు తుపాకులతో బెదిరించినా వెరవని గుండె కుంజా బొజ్జిది. ఏజెన్సీ సుందరయ్యగా అందరికీ సుపరిచితులైన కుంజా బొజి మరణం పార్టీకి తీరని లోటు. ముఖ్యంగా గిరిజనానికి జీర్ణించుకోలేని విషయం. ప్రజల పక్షాన అసెంబ్లీలో వాణి వినిపించారు. మన్నెం అభివృద్ధిలో తనదైన పాత్ర పోషించారు. పోడు ఉద్యమాలు మొదలు పోలవరం వరకు ఎన్నో సమస్యలను ఇరువురు అసెంబ్లీలో ప్రస్తావించారు. కమ్యూనిస్టు పార్టీ నుంచి ప్రస్థానాన్ని ప్రారంభించి మార్క్సిస్టుగా బొజ్జి స్థిరపడ్డారు. మార్క్సిజమే జీవితంగా గడిపారు. పూటకో పార్టీ మార్చే నాయకులున్న రోజుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం అనుక్షణం పాటుపడిన మహనీయులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్య జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం. ఓవైపు నక్సలైట్లు, మరోవైపు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, భూస్వాములు ఇలా ఎందరో బొజ్జిని బెదిరించినా... దాడులు చేసినా...మార్క్సిజం కోసం పాటుపడ్డారు. గిరిజనుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా...మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ఇరువురు కృషి చేశారు. నాయకులుగా...ప్రజాప్రతినిధులుగా...ఓ మార్క్సిస్టుగా... అన్నింటికీ మించి వ్యక్తులుగా కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల జీవితం ఆదర్శప్రాయం. మన్నెం ప్రజల కోసం జీవితాంతం పాటుపడిన ఎందరో మార్క్సిస్టు వీరులు...వారందరికీ నా విప్లవ జోహార్లు.



పోడు రైతులకు అండగా ఆదివాసీల ముద్దుబిడ్డగా..

- వారి జీవితాల్లో వెలుగు నింపిన అమరజీవి సున్నం రాజయ్య

- టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి- కారం పుల్లయ్య

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచలం శాసనసభ్యుడిగా మూడు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించిన అమరజీవి మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య పోడు రైతులకు అండగా ఉండడంతో పాటు మన్యం ప్రజలకు వీరత్వాన్ని నూరి పోసి వారి జీవితాల్లో వెలుగు నింపిన మన్యం వీరుడు అమరజీవి సున్నం రాజయ్య అని టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు. భద్రాచలం నియోజవర్గ శాసనసభ్యుడిగా, గిరిజన సంఘం రాష్ట్ర నేతగా పోడు రైతుల పక్షాన అలుపెరగని పోరాటాలు నిర్వహించారన్నారు. పోడు కొట్టి సాగు చేసుకుంటున్న పోడు భూముల జోలికి వస్తే ఖబడ్దార్ ఓ ప్రభుత్వమా అంటూ పాలకులకు హెచ్చరికలు చేయడంతో పాటు పోడు కొట్టి సాగు చేసుకుంటున్న ప్రతి పేద గిరిజనుడికి అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు అందజేయాలని ఆనాడు రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వేల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు ఇప్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. 2003లో భద్రాచలం అటవీ రేంజి పరిధిలోని తునికి చెరువు బీట్‌లో గల మారాయిగూడెం, భీమవరం గ్రామాలకు చెందిన పోడు భూముల్లో అరక కట్టి నాటు వేయడానికి వచ్చినప్పుడు మొదటి సారి తాను రాజయ్యను కలవడం జరిగిందన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న సమయంలో 2008లో పార్టీ పిలుపు మేరకు డివిజన్ కేంద్రానికి పూర్తి కాలపు కార్యకర్తగా వెళ్లడం జరిగిందన్నారు. 2009లో గిరిజన సంఘం డివిజన్ కార్యదర్శిగా పని చేసే సమయంలో రాజయ్యతో పాటు డివిజన్ వ్యాప్తంగా పర్యటించారు. 2011లో సున్నం రాజయ్య సిపిఐ(ఎం) డివిజన్ కార్యదర్శిగా తాను డివిజన్ కమిటీలో సభ్యుడిగా పని చేశానన్నారు. రాజయ్యకు కరోనా వచ్చిన సమయంలో అన్నీ తానై చూసుకోవడం జరిగిందన్నారు.





పోరాటాల పురిటి గడ్డ భద్రాద్రి

- సీపీఐ(ఎం) నియోజక వర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భద్రాచలం

అమరవీరుల త్యాగాలతో పునీతమైన భద్రాద్రి నియోజకవర్గం గిరిజన గిరిజనేతరుల ఐక్యతకు నిదర్శనం. అమరవీరుల త్యాగాలతో పునీతమైన పోరుగడ్డ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) ఏడు పర్యాయాలు, సీపీఐ ఒక పర్యాయం మొత్తంగా ఎనిమిది సార్లు ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు గెలిచారు. సీపీఐ(ఎం) తరుపున ఎంపీగా డాక్టర్ మీడియం బాబురావు గెలిచారు. ఎమ్మెల్యేలుగా 1978 నుండి సీపీఐ(ఎం) ప్రస్థానం ప్రారంభమైంది. కామ్రేడ్ ముర్ల యాద్రయ్య రెడ్డి ఒక సారి, కామ్రేడ్ కుంజా బొజ్జీ మూడు సార్లు, కామ్రేడ్ సున్నం రాజయ్య మూడు సార్లు గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి వన్నెతెచ్చారు. ఎటువంటి అవినీతి మచ్చ లేకుండా ప్రజలకు జవాబుదారుతనంగా సేవ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధి దగ్గర నుండి సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీలు, జడ్పీటీసీలు వరకు అన్ని స్థాయిలో ఉన్న ప్రజా ప్రతినిధులతో కలకలలాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు. ఒకపక్క అరాచక మావోయిస్టు శక్తులు రెండవ పక్క కాంగ్రెస్ నిర్బాంధాలు ఈ తరుణంలోనే 1984లో తెలుగుదేశం హెూరు వీటన్నింటినీ తట్టుకొని సీపీఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గంలో అనేక వరుస విజయాలు సాధించిన చరిత్ర సీపీఐ(ఎం) సొంతం. మరొక పక్క కాంగ్రెస్ ఎమర్జెన్సీ లాంటి సమయంలోకాంగ్రెస్ నిర్బాంధాలను ఎదుర్కొంటూనే ప్రజల కోసం మావోయిస్టుల చేతుల్లో చందర్రావు, బత్తుల భీష్మారావు, శ్యామల వెంకట రేడ్డి అమరులైనారు. టివిఆర్ చంద్రం, ఎలమంచి సీతారామయ్య, బిఎస్ రామయ్య, కుంజా బుజ్జి, సున్నం రాజయ్యలు సైతం కడకంట వరకూ ఎర్ర జెండా నీడలో అశువులు బాశారు. ఇది భద్రాచలం నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పోరాటాల చరిత్ర. ఈ చరిత్రను ప్రజలకు గుర్తుండకుండా చేయటం కోసం పాలకవర్గాలు కుట్రలు, కుతంత్రాలు చేశాయి. ఈ నియోజకవర్గాన్ని మూడు ముక్కలుగా చేశారు. ప్రజలకు అన్యాయం చేశాయి. నియోజకవర్గ అభివృద్ధి నాడు సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులు సాధించినవే తప్ప ప్రస్తుతం ఉన్న పాలకవర్గాలు అదనంగా ఈ కాలంలో సాధించింది ఏమీ లేదు. రాష్ట్ర విభజన సందర్భంగా భద్రాద్రి జిల్లా భద్రాద్రి నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేశారు. ఆనాడు ఉమ్మడిగా ఉన్నటువంటి భద్రాచలం నియోజకవర్గం లోని చింతూరు, వీఆర్ పురం, కూనవరం, భద్రాచలం మండలాలను తూర్పుగోదావరి జిల్లాలోకి అలాగే వెంకటాపురం, వాజేడు మండలాలను ములుగు జిల్లాలోకి మార్చి ప్రజలపై తమ కసిని కేంద్ర బిజేపి తీర్చుకున్నది. సీపీఐ(ఎం) పట్టును తగ్గించాలని ప్రజలతో ఉన్న బంధాన్ని లేకుండా చేయాలని పాలకవర్గాలు చేసినటువంటి ఈ కుట్రలో ప్రజలు సమిధలు అయ్యారని చెప్పక తప్పదు. పోలవరం బ్యాక్ వాటర్ వలన భద్రాచలం పట్టణంలోని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఏ సమయంలో ఏమి జరుగుతుందోనని మానసిక ఆవేదనను పడుతున్నారు. ఆందోళన చెందుతున్నారు. ఈ పాపం బీజేపీ దే. చివరకు నిత్యం శ్రీరామ జపం చేసే బీజేపీ భద్రాద్రి రామాలయాన్ని, రామున్ని సైతం జల సమాధి చేసే ప్రమాదకర నిర్ణయం బీజేపీ తీసుకుంది. అందుకు కారణం భద్రాద్రి రాముడు మతోన్మాద రాముడు కాదు లౌకికవాది అనేది మేధావుల చర్చ. బిజెపి తన సొంతం హిందుత్వ ఎజెండా కోసం ఇటువంటి నిర్ణయాలకు పూనుకుంది. చివరకు భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణకు అప్పగించాలన్న రెండు తెలుగు రాష్ట్రాలను ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత బిజెపిపై ఉన్నది. కానీ ఆ పని బిజెపి చేయదు. ఫలితంగా ఓట్లు వేసి గెలిపించిన ప్రజలే మూల్యం చెల్లించుకోవాల్సిన అగత్యం ఏర్పడింది.



ఖచ్చితంగా పాలకవర్గాల మెడలు వంచి ప్రజల హక్కులు సాధించడానికి సీపీఐ(ఎం) పోరాటాలు జరుగుతూనే ఉంటాయి. ప్రజలు సీపీఐ(ఎం) పోరాట చరిత్రను అర్థం చేసుకుంటున్నారు. ఆదరిస్తారని అభిలాషిస్తు నియోజకవర్గంలోని సీపీఐ(ఎం) తరపున అశు వులు పాసిన అమరవీరుల త్యాగాలను వృధా కానీయకుండా వారి లక్ష్యం ఆశయం కోసం పనిచేయటమే నేడు వారికి మనవిచ్చే ఘనమైన నిజమైన నివాళి.



కార్మిక పక్షపాతికి కామ్రేడ్ రాజయ్య

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి

నవతెలంగాణ-చర్ల

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కార్మిక పేదల పక్షపాతి రాజయ్యకు నివాళ్ళు అర్పిస్తున్నాం. జిల్లా, రాష్ట్రంలో అనేక కార్మిక పోరాటాలకు అండగా నిలిచారు. అంగన్ వాడీ, ఆశా, గ్రామదీపికల వేతనాల పెరుగుదలకు రాజయ్య కృషి మరువలేనిది. హాస్టల్ వర్కర్లు, మిడ్ డే మిల్స్ వర్కర్లు కోసం ఆయన ప్రభుత్వంపై చేసిన ఒత్తిడి పోరాటం వెలట్టలేనిది. భద్రాచలంలో పీజీ కళాశాల, ట్రైబల్, బీఇడి కళాశాల, వాజేడు, వెంటాపురం, వీఆర్ పురం, చింతూరులో జూనియర్ కళాశాలల ఏర్పాటులో రాజయ్య కృషి కీలకమైనది. ఎస్ఎంహెచ్ హాస్టల్స్ ఏర్పాటు ఏరియా, హాస్పటల్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. నిజాయితీగల ప్రజాప్రతినిధిగా చట్టసభలలో ప్రజావాణి వినిపించారు. ప్రజల మనిషి మరణం ఉద్యమాలకు తీరని లోటు. 1997-98 నుండి రాజయ్యతో ఉద్యమాలలో కలిసి పనిచేశారు. మాస్ లీడర్ ఆయనకు విప్లవజోహార్లు.







మచ్చలేని మహనీయుడు ఆదర్శ నేత కుంజా బొజ్జి

నవతెలంగాణ-చర్ల

కామ్రేడ్ కుంజా బొజ్జి 1926 ఫిబ్రవరి 10న వీఆర్ పురం మండలం అడివి వెంకన్నగూడెం గ్రామంలో నిరుపేద ఆదివాసీ కుటుంబంలో కుంజా జోగయ్య, లచ్చుమ్మ దంపతులకు 7వ సంతానంగా (బొజ్జికి ఐదుగురు అన్నలు, ఒక అక్క) కామ్రేడ్ కుంజా బొజ్జి జన్మించారు. పశువుల కాపరిగా వున్న బొజ్జి కమ్యూనిస్టు ఉద్యమం ప్రజానాయకుడిగా మార్చింది. 1948-1950 మధ్యకాలంలో తెలంగాణ సాయుధరైతాంగ పోరాట దళాలు విఆర్ పురం ప్రాంతానికి రక్షణ కోసం ప్రవేశించాయి. కామ్రేడ్ బొజ్జికి ఆ దళాలతో పరిచయం ఏర్పడింది. దళాలకు కొరియర్ గా బొజ్జి పనిచేయటం ప్రారంభించారు. అదే పరిచయం బొజ్జిని కమ్యూనిస్టు ఉద్యమం వైపు నడిపింది. ఆకాలంలో విద్యా, వైద్యం అభివృద్ధి అనేది ప్రజలకు అందుబాటులో లేదు. అటువంటి సమయంలో గిరిజన గ్రామాలలో కమ్యూనిస్టుల ప్రవేశం ప్రజల జీవితాలలో కొత్తవెలుగులు నింపిందని చెప్పవచ్చు. 1951-1952 ప్రాంతంలో ఏర్పాటైన మొదటి కమ్యూనిస్టు శాఖలో సభ్యునిగా బొజ్జి ప్రజా జీవితం ప్రారంభమై 2021 ఏప్రిల్ 12 వరకు సాగింది. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో మేకల పుల్లరి, ఫారెస్టు దోపిడీ, తునికాకు కట్టరేట్లు పెంపు, భూముల రీసర్వే, భూ పంపిణీ, సాగుభూములపై హక్కులు కల్పించాలనే ప్రధాన డిమాండ్లపై పోరాటాలు నిర్వహించారు. ఈ పోరాటాల్లో బొజ్జి అత్యంత క్రియశీలకంగా వ్యవహరించారు. సాయుధ దళాలు అందించిన పెద్దబాల శిక్ష పుస్తకం ద్వారా చదువు నేర్చుకున్నారు. చదివింది పెద్దబాల శిక్ష అయినప్పటికి బొజ్జి జ్ఞాపకశక్తి అపారమైనది. 95 సంవత్సరాల వయస్సులోను అనేక పోరాట ఘటనలు తేదీ సమయం వంటి విషయాలు మర్చిపోకుండా గుర్తుపెట్టుకున్నారు. ప్రజా ఉద్యమాలలో చురుకుగా వ్యవహరిస్తున్న బొజ్జి కమ్యూనిస్టు సిద్ధాంతం ఆచరణ పట్ల కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన చీలికల నేపథ్యంలో 1964లో కుంజా బొజ్జి సీపీఐ(ఎం) వైపు నిలబడి తుదిశ్వాస విడిచే వరకు, సీపీఐ(ఎం)లోనే కొనసాగారు. భూముల రీసర్వే కోసం, భూహక్కుల కోసం ధర్నా చేస్తుంటే ప్రభుత్వం లాఠీ చార్జీ చేసి తలపగలగొట్టారు. అయిన సరె పట్టువీడక పోరాటం చేయటంతో భూములు సర్వే చేసి హక్కులు కల్పించారు. పార్టీలో నాయకుడిగా ఎదుగుతూ, అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న సీపీఐ(ఎం)ను దెబ్బతీయటం కోసం.. ఆనాటి పీపుల్స్ వార్ నక్సలైట్లు బొజ్జి ఇంటికి వచ్చి 1983లో పార్టీకి రాజీనామా చేయాలని లేదంటే చంపుతామని బెదించారు. నేను మామూలుగా చనిపోతే నాకోసం 10 జెండాలు ఎగురుతాయి. మీరుగా నన్నుచంపితే ఈనియోజకవర్గంలో 10వేల సీపీఐ(ఎం) జెండాలు ఎగురుతాయి. కాబట్టి నన్ను చంపితే మా పార్టీకి లాభామే గాని నష్టం లేదని నక్సలైట్లకు సవాల్ చేసిన నాయకుడు బొజ్జి. టివిఆర్ చంద్రం, బండారు చందర్రావు, బొప్పెన బీమయ్య, యలమంచి, సీతారామయ్య, బత్తుల భీష్మారావు, బీఎస్ రామయ్య, ఇర్పా శ్రీరాములు, మార్తా శ్రీరాంమూర్తి, శ్యామల వెంకటరెడ్డి, చింతూరి వెంకట్రావు, ఉయిక పాపరావు వంటి ఉత్తమ నాయకులతో కలిసి భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి అశేష కృషి చేశారు. ఒక వైపు సిపిఐ(ఎం) ప్రజా పోరాటాలు, మరోవైపు సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధుల కృషి కలిసి ఈ ప్రాంత అభివృద్ధి ముందుకు సాగింది.



1980లోనే మారుమూల గిరగిజన గ్రామాలకు విద్యుత్, విద్యా, రహదారులు, వైద్యసేవల కోసం హాస్పిటల్స్ ఏర్పాటుకు గట్టి కృషి ప్రారంభమైంది. ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకుంటూ పోరాటంలో అగ్రబాగంలో నడుస్తున్న కామ్రేడ్ కుంజా బొజ్జిని పార్టీ1985లో ఎంఎల్ఏగా పోటీలో దింపింది. కాంగ్రెస్ అభ్యర్థి సోడి భద్రయ్యను ఓడించి 1985 మార్చి 5న మొదటి సారిగా ఎంఎల్ఏగా గెలుపొందారు. అలా వరుసగా1989, 1994మూడుసార్లు ఎంఎల్ఏ పదవి పొంది 1999 వరకు కొనసాగారు. 1985 నవంబర్ 5న మామూల గిరిజన గ్రామమైన జీడిగుప్పకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు బండారు చందర్రావు, బీష్మారావు, సున్నం రాజయ్యలతో కలిసి ఎంఎల్ఏగా వున్న బొజ్జి జీడిగుప్ప వెళ్ళివస్తుంటే.. పీపుల్స్ వార్ నక్సలైట్లు దాడిచేసి చందర్రావు, భీష్మారావులను హత్యచేశారు. బొజ్జిని, రాజయ్యని తీవ్రంగా కొట్టారు. ఆ దాడిలో బొజ్జి చెవి వినికిడి కొల్పోయారు. అలా అనేకరకాల దాడులు, బెదిరిపులను నిర్బంధాలను ఎదిరించి ప్రజాసేవకు అంకితమైన ఆదర్శనాయకుడు బొజ్జి. ఎంఎల్ఏగా శాసన సభలో ప్రజలవాణి వినిపించారు. చలోక్తులతో అత్యంత సరళమైన భాషతో ప్రజల సమస్యలను ప్రస్తావించేవారు.

నియోజకవర్గమే కాదు ఉమ్మడి రాష్ట్రంలే ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు ఎక్కడ గిరిజనులు, పేదలు, కార్మికుల పోరాటాలు జరిగానా పార్టీ ఆదేశం మేరకు అక్కడకు వెళ్ళి పోరాటంలో పాల్గొనటం, ఆ ప్రజల సమస్యలను శాసన సభలో ప్రస్థావన చేయటం ద్వారా పరిష్కారానికి కృషి చేశారు. భద్రాచలంలో 2వ వాటర్ ట్యాంక్ నిర్మాణం, కరకట్ట నిర్మాణం, 100 పడకల హాస్పటల్, అతియంత మారుమూల గ్రామాల్లో సైతం పాఠశాలలు ఏర్పాటు చేయించారు. 1993 ప్రాంతంలో గిరిజనేతర పేదలు ప్రజలు సాగుచేస్తున్న భూములు గుంజుకునేందుకు పాలకులు ప్రయత్నిస్తే అడ్డుతిరిగి ప్రజల పక్షం నిలిచారు.

నిరంతరం ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో వుంటూ.. మచ్చలేని ప్రజా జీవితాన్ని అనుభవించారు. ఒక్కసారి ఎంఎల్ఏగా గెలిస్తేనే కోట్లు కూడబెట్టుకునే ఈరోజులలో 3సార్లు ఎంఎల్ఏగా పనిచేసినా.. ఎటువంటి ఆస్తులు పోగుచేసుకోని నిజాయితీ పరుడు బొజ్జి. తనను డబ్బు, పదవులతో కొనుగోలు చేయాలని చూసిన బూర్జువా పార్టీల నేతలకు ఏనాడు తలవంచలేదు. పదవులు డబ్బు నా పార్టీ సభ్యత్వం ముందు ఎందుకు పనికిరావని సమాధానం ఇచ్చాడు. డబ్బు, పదవులు నా కాలిగోటితో సమానమని, నన్ను, నా పార్టీ సభ్యత్వాన్ని కొనే శక్తి ఎవడికీ లేదని స్పష్టం చేసి పార్టీ సభ్యత్వం విలువను గుర్తు చేశారు. ప్రజలను సంఘటితం చేసి పార్టీకి పూర్వ వైభవం తేవటంమే బొజ్జికి ఇచ్చే నివాళి.

అమరవీరుల వారసత్వాన్ని కొనసాగిద్దాం

- మరోసారి నియోజకవర్గంలో ఎర్రజెండా ఎగరవేద్దాం
- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



ఉమ్మడి భద్రాచలం మార్క్సిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణం బండారు చందర్రావు, యలమంచి సీతారామయ్య, బత్తుల భీష్మారావు, శ్యామల వెంకటరెడ్డి, మడివి మూకయ్య, మార్తా శ్రీరామ్మూర్తి, బిఎస్ రామయ్య, టివిఆర్ చంద్రం, మొదలగు అమరవీరుల త్యాగ ఫలితం నాడు మేకల పుల్లరి, ఫారెస్ట్ దోపిడీకి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించారు. తునికాకు కట్ట రేటు, వ్యవసాయ కూలీ రేట్ల సాధన కోసం వారు నిర్వహించిన ప్రజా పోరాటాలు సీపీఐ(ఎం)ను తిరుగులేని శక్తిగా నిలిపాయి. భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులుగా 8 పర్యాయాలు మార్క్సిస్టు పార్టీ నుండి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు అమరవీరులు ముర్ల యర్రయ్య రెడ్డి, కుంజా బుజ్జి, సున్నం రాజయ్యలు నిస్వార్ధంగా, నీరాడంబరంగా, నిజాయితీగా నియోజకవర్గ ప్రజలకు అందించిన సేవలు మార్క్సిస్టు పార్టీని ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలిపాయి. నియోజకవర్గ అభివృద్ధిలో విద్యా, వైద్యం, సాగునీరు, తాగునీరు, మౌలిక సదుపాయాలు అందించడంలో వారి పాత్ర మరువలేనిది. భద్రాచలం పట్టణానికి పొంచి ఉన్న పోలవరం ప్రమాదం నుండి భద్రాచలం రక్షించాలని కోరుతూ స్వతంత్రంగా సీపీఐ(ఎం) పోరాటాల రూపకల్పన చేయడంతో పాటు ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తోంది. అమరవీరుల రక్తార్పణంతో నిర్మించిన భద్రాచలం ఉద్యమాన్ని, వారి వారసత్వాన్ని మనం కొనసాగించాలి. ఎర్రజెండా అవునత్యాన్ని గ్రామ గ్రామాన నిలబెట్టాలి. రానున్న కాలంలో భద్రాద్రి గడ్డపై ఎర్రజెండాను ఎగరవేసి అమర వీరులకు అంకితం చేయాలి. అదే మన ముందున్న తక్షణ కర్తవ్యం అందుకు పార్టీ కార్యకర్తలు కార్యోన్ముఖులు కావాలి.

పేదలకు ఎర్రజెండే అండా..

- అమరవీరుల స్ఫూర్తితో పార్టీని పునర్ నిర్మించాలి
- జిఎస్ శంకర్రావు, సిపిఎం సీనియర్ నాయకులు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



పేదల పక్షాన నిలబడి పోరాడేది ఒక్క ఎర్రజెండా మాత్రమేనని పేదలకి అండ దండ ఎర్ర జెండానే అటువంటి ఎర్రజెండాని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలపై కచ్చితంగా ఉంటుందని సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు జిఎస్ శంకర్‌రావు అన్నారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంత గిరిజన పేద ప్రజల కోసం పోరాడి తమ ప్రాణాలను సైతం విడిచిపెట్టిన అమరవీరుల స్ఫూర్తితో పార్టీని పునర్ నిర్మించుకొని భద్రాచలం ఏజెన్సీలో తిరిగి ఎర్రజెండాని ఎగురవేయాలి. ప్రజల పక్షాన పోరాడుతున్న మార్క్సిస్టు పార్టీ నాయకులైన బండారు చందర్రావు, భత్తుల భీష్మారావు, శ్యామల వెంకట్ రెడ్డితో పాటు ఎంతోమంది నాయకులను మావోయిస్టులు పొట్టన పెట్టుకున్నారు. వారి స్ఫూర్తితో మరింత మంది కార్యకర్తలు నాయకులు తయారయ్యారే తప్ప ఎవరు బెదిరి పారిపోలేదని గుర్తు చేశారు. వ్యక్తులను చంపినంత మాత్రాన ఆశయాలని ఎవరు చంపలేదని ఆయన స్పష్టం చేశారు. భద్రాచల ప్రాంత అభివృద్ధి కోసం యలమంచిలి సీతారామయ్య, టీవీ చంద్రం, బీఎస్ రామయ్య, వంటి నాయకులు తాము జీవించునున్నంత కాలం ప్రజాసేవకే తమ జీవితాలను అంకితం చేశారని గుర్తు చేశారు. అలాగే పదవులు ఉంటే ప్రజా సంక్షేమానికి తప్పా వ్యక్తిగత స్వార్ధానికి కాదని నమ్మి పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఈ ప్రాంత అభివృద్ధికి తమకున్న అవకాశాలను మొత్తం ఉపయోగిస్తూ భద్రాచలం అభివృద్ధికి కుంజా బుజ్జి, సున్నం రాజయ్య ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. సున్నం రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే ప్రభావతి భద్రాచలం మండల జడ్పిటిసిగా ఐదు సంవత్సరాల కాలం నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేశారని అన్నారు. ఆ కాలంలో భద్రాచలం మండలంలో ఎటపాక నుండి తోటపల్లి వరకు గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించే దాంట్లో సున్నం రాజయ్య సహకారంతో జడ్పిటిసి ప్రభావతి తన నిధులతో మంచినీరు విద్యుత్ రోడ్లు డ్రైన్లు నిర్మించడంతో పాటు అనేక రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేశారని గుర్తు చేశారు.

ఆదివాసీ ఆణిముత్యాలు రాజయ్య, కుంజా బొజ్జి

- సున్నం గంగ, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



నిరంతరం పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసిన సున్నం రాజయ్య, కుంజా బుజ్జి ఆదివాసీ ఆణిముత్యాలు అని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగా అభిప్రాయపడ్డారు. మూడు పర్యాలు ఎమ్మెల్యేగా గెలిచిన సాధారణ జీవితాన్ని గడిపి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తమ పదవీకాలం మొత్తం కూడా గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు గిరిజన పేదలకు అన్ని సహాయ సహకారాలు అందించాలని గుర్తు చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలుగా ఉండి అసెంబ్లీలో భద్రాచలం సమస్యలపై అనేక మార్లు పోరాడి విజయం సాధించారని వారి కృషి ఫలితంగానే నేడు భద్రాచలం ఈ మాత్రం అభివృద్ధి అయినా కనిపిస్తుందని ఆమె అన్నారు. సున్నం రాజయ్య, బొజ్జి స్ఫూర్తితోనే పార్టీలో పనిచేస్తున్నానని భవిష్యత్తులో వారి స్ఫూర్తితో మరింతగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అమరుల స్ఫూర్తితో ఉద్యమంలో అడుగు పెట్టాను

- భీమవరపు వెంకటరెడ్డి

సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



పేద ప్రజల పక్షాన పోరాడితే ప్రాణాలు పోతాయని తెలిసినా అడుగు వెనక్క వేయకుండా ప్రాణాల కంటే ప్రజా పోరాటాల ముఖ్యమని నరహంతక నక్సలైట్ల చేతిలో తమ ప్రాణాల్ని తృణప్రాయంగా విడిచిపెట్టిన బండారు చందర్రావు, భత్తుల భీష్మారావు, శ్యామల వెంకటరెడ్డి వంటి నాయకుల స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలోకి అడుగు పెట్టానని వారి స్ఫూర్తితో పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో గిరిజనులు, గిరిజనేతర పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ జీవితాంతం పోరాడి ఆదివాసీ ఏజెన్సీ మారుమూల గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించే దాంట్లో సఫలమైన యలమంచిలి సీతారామయ్య, బిఎస్ రామయ్య టీవీఆర్ చంద్రం ఇతర యువజన నాయకులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. పార్టీ ద్వారా ప్రజల వచ్చిన ప్రజా ప్రతినిధి పదవులను ఏమాత్రం వ్యక్తిగత స్వార్ధానికి ఉపయోగించకుండా తమ జీవితాంతం పేద ప్రజల పక్షాన నిలబడ్డ ఆదర్శ ప్రజా ప్రతినిధులు కుంజా బుజ్జి, సున్నం రాజయ్యలను భద్రాచలం ఏజెన్సీ అభివృద్ధి ప్రధాతలగా నిలిచిన వీళ్లు ఎప్పటికీ అమర జీవులుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని స్పష్టం చేశారు. సున్నం రాజయ్య చివరిసారిగా 2014లో ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో భద్రాచలం పట్టణ కార్యదర్శిగా పనిచేసిన నేను అనేక రకాల ప్రజా సమస్యలను సున్నం రాజయ్య సహకారంతో పరిష్కరించడమే కాక పట్టణానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాజయ్య అత్యధిక నిధులు కేటాయించే అభివృద్ధి చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాంటి ప్రజాప్రతినిధులు ఈరోజు మన మధ్య లేకపోయినా వారి స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకెళ్లటమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని ంభీమవరపు వెంకటరెడ్డి ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారుఆదివాసి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన అసువులు బాసిన అమరులకు లాల్ సలాం అన్నారు.

రాజుపేట కాలనీని ఏర్పాటు చేసిన ఘనత కుంజ బొజ్జి, సున్నం రాజయ్యలదే

- నాదెండ్ల లీలావతి, సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



భద్రాచలం పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు భూ పోరాటం ద్వారా స్థలాలు ఇప్పించి రాజుపేట కాలనీని ఏర్పాటు చేసిన ఘనత కుంజా బుజ్జికి దక్కుతుంది. శివారు ప్రాంతమైన రాజుపేటకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంలో సున్నం రాజయ్య కృషి మరువలేనిది. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో భద్రాచలం శాసనసభ్యులుగా గెలిచిన కుంజా బుజ్జి రాజుపేట కాలనీకి ఏర్పాటు చేసి వాళ్లకి మౌలిక సదుపాయాలతో పాటు నివాస హక్కు పత్రాలు అందించేందుకు స్వయంగా ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లి ఇక్కడ ఉన్న నిరుపేదల సమస్యలను వివరించి ఆ కాలనీ ఏర్పాటుకి కుంజా బొజ్జి విజయం సాధించారని తర్వాత కాలంలో ఎమ్మెల్యేగా గెలిచిన సున్నం రాజయ్య రాజుపేట కాలనీకి మంచినీళ్లు, విద్యుత్, రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి రాజుపేట కాలనీ అభివృద్ధిని చేశారు. ఆ అమరవీరుల కృషి ఫలితంగానే ఈ రోజు రాజుపేట కాలనీ నిలిచిందని ఆమె గుర్తు చేశారు. ఏ స్వార్థం లేకుండా ప్రజా జీవితాన్ని గడిపిన ఆ అమరవీరులు మన మధ్య లేకపోయినా వారు సాధించిన పలితాలు ఈరోజు భద్రాచలం నియోజకవర్గంలో కనిపిస్తున్నాయని గుర్తు చేశారు.

మార్క్సిస్ట్ సిద్ధాంత ఆచరణాత్మక నాయకత్వం సీపీఐ(ఎం) కే సాధ్యం...

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు

ఏజే రమేష్

నవతెలంగాణ-భద్రాచలం

ఉమ్మడి భద్రాచలం నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పార్టీ ఉద్యమం అనేక ఆటుపోట్లను ఎదుర్కొంది. ఆనాటి అధికార కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నుండి ఒక వైపు, నక్సలైట్స్ మూకల నుండి మరో వైపు ఉద్యమాన్ని కాపాడుకోవడంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా నిలబడ్డ యోధులు బండారు చంద్రరావు, బత్తుల భీష్మారావు, శ్యామల వెంకటరెడ్డి తదితరులున్నారు. యలమంచి సీతారామయ్య నుండి బొప్పెన భీమయ్య వరకు నాయకత్వంతో పాటు సున్నం గంగరాజు నుండి పత్రా ముత్యం వరకు విలువైన ఆణి ముత్యాలు వంటి కార్యకర్తలు అనేక మంది నియోజకవర్గం నుండి గ్రామ స్థాయి వరకు ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ఈ తరానికి తలలో నాలుకగా పని చేసిన కుంజా బొజ్జి, సున్నం రాజయ్య మాస్ లీడర్లుగా నియోజకవర్గంలోనే కాక ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా మంచి గుర్తింపు పొందారు. పార్టీలో, పార్లమెంటరీ రంగంలో పార్టీ పద్ధతులకు కట్టుబడి పని చేశారు. చనిపోయే రోజు వరకు ప్రజల మధ్యనే ఉన్నారు. సున్నం రాజయ్య కరోనాతో మనకు దూరం కాగా, బొజ్జి వయోభారంతో మనకు దురయ్యారు. పైన తెలియజేసిన నాయకత్వంలో కొద్ది మంది మాత్రమే మార్క్సిస్ట్ సిద్ధాంత పటిమ కలిగిన వారైతే, మిగిలిన వారంతా ఆ సిద్ధాంతాన్ని క్లాసుల ద్వారా విని ఆకళింపు చేసుకుని ప్రజా ఉద్యమాలలో చివరి దాకా నిలబడ్డారు. మార్క్సిస్ట్ యోధులుగా కీర్తింపబడు తున్నారు.



వారి ఆలోచనలకు అనుగుణంగా మన పార్టీ చేస్తున్న బీజేపీ వ్యతిరేక క్యాంపెయిన్‌ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే అమర వీరులకు ఇచ్చే ఘనమైన నివాళి. వారు ఏ ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటాలు నడిపారో, ఆ పోరాటాలను సమరశీలంగా నిర్వహించడమే వారికిచ్చిన నిజమైన నివాళి.

అమరులు ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొన్నారు

- వైవి రామారావు, భద్రాచలం పట్టణ పార్టీ కార్యదర్శి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



భద్రాద్రి గడ్డపై ఆదివాసీ హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన మార్క్సిస్టు మహానేతలు నాటి మేకల పుల్లరి దగ్గర నుండి నేటి పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక పోరాటం వరకు ఆదివాసీ హక్కులపై వారికి జరిగిన అన్యాయాలపై పోరాడిన అమరులు బండారు చంద్రరావు, బత్తుల భీష్మారావు, ఎలమంచి సీతారామయ్య, పులిరామయ్య, టీవీఆర్ చంద్రం, మడివి ముకయ్య బిఎస్ రామయ్య, కుంజా బొజ్జి, సున్నం రాజయ్య ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొన్నారు. ఒకవైపు నక్సలైట్లు దాడులు, రెండోవైపు ఫారెస్ట్ అధికారులు వేధింపులు ప్రభుత్వ నిర్బంధం భూమి, గూడు, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఆదివాసీ పోరాటాలు సాగాయి. అనేక సమస్యలను అధ్యయనం చేసి మార్క్సిస్టు దృక్పథంతో అవగాహన కల్పించి వారిని చైతన్యం పరిచి భద్రాద్రికి ఆదివాసులు రక్షణ కవచంలా కాపాడే లాగా అవగాహన కల్పించిన మార్క్సిస్ట్ పార్టీ, గిరిజన గిరిజనేతర ఐక్యత చాటిన మహా నాయకులు నేడు ఇతర ప్రాంతాలు లాగా అరాచక శక్తులు అల్లరి మూకలు నుండి ప్రశాంత వాతావరణంలో నివసించే విధంగా ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసిన ఆదివాసీ ప్రజాప్రతినిధులు గెలిచిన సందర్భంలో గ్రామసభలు నిర్వహించి మోతెగూడెం నుండి జీడిగుప్ప వరకు జీడిగుప్ప నుండి లొట్టి పిట్టగండి వరకు పట్టణంలో మారుమూల కాలనీలు సైతం ఎక్కడ ఏది అవసరమో దానిని పోరాటం ద్వారా ప్రజా ప్రతినిధుల ద్వారా సాధించిన మహానాయకుడు భద్రాచలం పట్టణంలో గిరిజన గిరిజన గిరిజనేతరుల ఐక్యత చాటిన మహనుభావులు. అటు ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతూ 5వ షెడ్యూల్ 1/70 ఉన్నప్పటికీ గూడు కోసం పొట్ట కూటి కోసం వచ్చే గిరిజనేతర పేద బిడ్డలను కూడా ఆదరించి భద్రాచలాన్ని ఒక పెద్ద పట్టణంగా తీర్చిదిద్దిన ఘనత సిపిఎంది. ఆ పార్టీ ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహించిన ఆదివాసీ వార్డు మెంబర్ మొదలుకొని ఎంపీ వరకు అవినీతికి తావు ఇవ్వకుండా పరిపాలన చేసిన చరిత్ర ఆదివాసీ నాయకులది. వారి త్యాగం మరువలేనిది. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకుల విధానాలపై పోరాడుతూ అమరుల ఆశయ సాధనను ముందుకు తీసుకుపోవటమే వారికి ఇచ్చే నిజమైన నివాళి.

ఎర్ర జెండా నీడలో తనను తాను చెక్కుకున్న శిల్పం

- నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం అమరజీవి సున్నం రాజయ్య
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ

నవతెలంగాణ-దుమ్ముగూడెం



ఎర్రజెండా నీడలో తనను తాను చెక్కుకున్న శిల్పం మాజీ ఎమ్మెల్యే అమరజీవి సున్నం రాజయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అన్నారు. ఆయన నిరాడంబర జీవితం నేటి యువతకు ఆదర్శం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మారుమూల అటవీ ప్రాంతమైన వరరామచంద్రాపురం మండలంలోని సున్నంవారిగూడెం జన్మించిన సున్నం రాజయ్య తన రాజకీయ ప్రస్థానం ఎర్రజెండా నీడలో మొదలు పెట్టారన్నారు. అడవి బిడ్డ నుంచి ఎర్ర జెండా ముద్దు బిడ్డగా మారే క్రమంలో రాజకీయంగా ఎంత ఎదిగినా తాను పుట్టి పెరిగిన నేపథ్యం, ఆ నేపథ్యం మందహాసాన్ని మరువని వ్యక్తి రాజయ్య అన్నారు.

నిబద్ధత కలిగిన నాయకుడు : తన తోడ పుట్టిన తమ్ముడు వివాహం అయిన కొద్ది రోజులకే మృతి చెందితే మార్క్సిస్ట్ దృక్పథంతో పిల్లలు లేని తన మరదలకు వారసత్వంగా ఆస్తిలో సగం వాటాను అందజేసిన ఆదర్శనేత రాజయ్య. కుటుంబ జీవనాధారం అయినటువంటి భూమిని గ్రామం కోసం 15 ఎకరాలు అందజేశారు. ఒక సాధారణ మానవుడు కూడా ఉన్నత కమ్యూనిస్టు, విప్లవకారుడిగా ఎలా జీవించ వచ్చో రాజయ్య జీవితం నేటి యువతకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.

నిరంతర కృషీవలుడు అమరజీవి సున్నం రాజయ్య

- డీసిసిబి మాజీ చైర్మన్ యలమంచి రవికుమార్

నవతెలంగాణ-దుమ్ముగూడెం



కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడిగా భద్రాచలం ఎమ్మెల్యేగా మూడు సార్లు పని చేసి గత మూడు సంవత్సరాల క్రితం కరోనా సోకి మృతి చెందిన అమరజీవి సున్నం రాజయ్య ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిరంతరం కృషి చేసేవారని మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ అన్నారు. భద్రాచలం డివిజన్ ఉద్యమ నిర్మాతలను స్మరించుకుంటూ ప్రత్యేక సంచికను ప్రచురించడం అభినందనీయమన్నారు. తాను 1986లో సిపిఐ(ఎం) పార్టీ సభ్యత్వం తీసుకుని క్రియాశీలకంగా రాజకీయాల్లో తన ప్రస్థానం కొనసాగించడం జరుగుతుందన్నారు. అమరజీవి సున్నం రాజయ్యతో 30 ఏళ్ల పాటు కలిసి పని చేశాను. భద్రాచలం డివిజన్‌లోని వాజేడు మండలం గుండ్లవాగు, వెంకటాపురం మంలంలోని పాలెం వాగు, చర్ల మండలంలోని వద్దిపేట చెక్ డ్యాం, చింతూరు మండలంలోని సోకిలేరు, నేలకోట సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాలు ఆయన హయంలో జరిగాయన్నారు. డివిజన్ వ్యాప్తంగా గిరిజన వసతి గృహాల భవనసముదాయాల నిర్మాణాలు, ప్రతి పల్లెకు బీటి రహదారులు, వాగుల పై బ్రిడ్జి నిర్మాణాలు వంటివి రాజయ్య హాయాంలో జరిగాయి. 2006 లో రాజయ్య రెండవ సారి ఎమ్మెల్యే గా గెలిచిన సమయంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్‌రెడ్డి కుమ్మరిగూడెం వద్ద రాజీవ్ సాగర్ పనులకు శంకుస్థాపన కోసం వచ్చిన సమయంలో తాను రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడి హోదాలో రాజయ్యతో కలిసి ప్రగళ్లపల్లి వద్ద లిఫ్టు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశాను. వెంటనే స్పందించిన రాజశేఖర్‌రెడ్డి ప్రతిపాదనలు సైతం సిద్ధం చేశారు. మండలంలోని మారుమూల గ్రామాల సాగు, తాగు నీటి అవసరాల దృష్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రగళ్లపల్లి లిఫ్టు నిర్మాణం కోసం సత్వర నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు.

నేడు పుచ్చలపల్లి సుందరయ్య, యలమంచి సీతారామయ్య వర్ధంతి

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మహోన్నత నేత విప్లవ వీరుడు భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య, భద్రాచలం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైనటువంటి సీతారామయ్యల వర్ధంతి వేడుకలను నేడు నిర్వహించేందుకు సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు భద్రాచలం డివిజన్ కో కన్వీనర్ కారం పుల్లయ్య తెలిపారు. లక్ష్మీ నగరం స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉన్న యలమంచి సీతారామయ్య, గుడ్ల శివరావు స్థూపం వద్ద జరిగే అమరుల వర్ధంతి వేడుకలకు మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు, డిసిసిబి మాజీ చైర్మన్ యలమంచి రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. కావున పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వర్ధంతి వేడుకలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రైతాంగ సమస్యల పట్ల స్పందించే వ్యక్తిత్వం రాజయ్యది

- రైతు సంఘం నాయకులు

కొడాలి లోకేష్ బాబు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



రైతాంగ సమస్యల పట్ల తక్షణమే స్పందించే వ్యక్తిత్వం అమరజీవి మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య. మండలంలోని రైతాంగ సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోతే తక్షణమే తక్షణమే ఆ సమస్యలకు పరిష్కారమార్గం చూపించేవారు. రామారావుపేట గ్రామానికి చెందిన గిరిజన రైతులు వర్షాకాలంలో పార్కెల వాగు దాటి పంట పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తాను రాజయ్య దృష్టికి తీసుకు పోవడంతో విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి నిధులు మంజూరు చేయించడంతో పాటు వెంటనే బ్రిడ్జి నిర్మించే విధంగా చర్యలు తీసుకోవడంతో రైతుల ఇబ్బందులు తొలగి పోయాయి. ప్రగళ్లపల్లి లిఫ్టుకు వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంతో పాటు ప్రగళ్లపల్లి లిఫ్టుకు సున్నం రాజయ్య పేరు నామకరణం చేయాలి.

కమ్యూనిస్టు ఉద్యమాలకు బలమైన ప్రాంతం

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు శరత్ బాబు


నవతెలంగాణ-భద్రాచలం రూరల్



అమరవీరుల త్యాగాలతో పునీతమైన భద్రాచలం డివిజన్ భద్రాచలం డివిజన్‌లోని కొంత భాగం అప్పటి తూర్పుగోదావరి జిల్లాలో ఉండేది. స్వతహాగా కమ్యూనిస్టు ఉద్యమాలకు పోరాటాలకు భద్రాచలం డివిజన్ చాలా బలమైన ప్రాంతంగా ఉండేది. 1977 నుండి ఇక్కడ సీపీఐ(ఎం) అభ్యర్థులు శాసనసభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. 2004 వరకు వరుసగా ఏడుసార్లు పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఘన విజయం సాధించాం. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ చీలిన తర్వాత సీపీఐ(ఎం) ఒక బలమైన కమ్యూనిస్టు పార్టీగా ఏర్పడి పోరాటాలను కొనసాగిస్తూ వచ్చింది. తునికాకు పోరాటం, పోడు భూముల పోరాటం, మేకల పుల్లరి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నడిచాయి. ప్రతి పోరాటం విజయవంతం అయ్యింది. ఆ పోరాటాల స్ఫూర్తితో డివిజన్లో పార్టీ మరింత విస్తరించింది. పార్టీ పెరుగుదలను సహించలేని మావోయిస్టులు కాంగ్రెస్ భూస్వాములు పార్టీ మీద అనేక దాడులు చేశారు. ప్రజల సహకారంతో వాటిని తిప్పి కొట్టి పార్టీ మరింత బలోపేతం అయింది. ఈ డివిజన్లో సీపీఐ(ఎం) ఉద్యమ అగ్ర నాయకులు మొదటి తరం నాయకులు బండారు చంద్రరావు, టీవీఆర్ చంద్రం, ఎలమంచిలి సీతారామయ్య, బిఎస్ రామయ్య, బొప్పెన భీమయ్య, కుంజా బుజ్జి, సున్నం రాజయ్య, గర్శేటి సుబ్బారావు, శ్యామల వెంకటరెడ్డి, బత్తుల భీష్మారావ్, పులిరామయ్య లాంటి అనేకమంది నాయకులు కార్యకర్తలు పార్టీ కోసం తమ ప్రాణాలను దారపోశారు. అమరవీరుల త్యాగాలతో, రక్తంతో భద్రాచలం డివిజన్ ఉద్యమం మరింత ఎరుపెక్కింది. అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను ధారపోసారో వాటిని స్ఫూర్తిగా తీసుకొని పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లటమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి. పోడు భూముల పోరాటం ద్వారా హక్కు పత్రాలు సాధించుకోవడం జరిగింది. ఇన్ని పోరాటాలు ఉద్యమాలు వెనుక అమరవీరుల త్యాగాలు మరువలేనివి, వెలకట్టలేనిది. అమరవీరులు స్ఫూర్తితో పార్టీని ఈ డివిజన్లో మరింత ముందుకు తీసుకు వెళ్ళవలసిన బాధ్యత అందరి మీద ఉంది. అమరవీరులకు విప్లవ జోహార్లు.

అమరజీవి ముర్ల యర్రయ్యరెడ్డి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత అల్లూరి జిల్లా, వీఆర్‌పురం మండలం జీడిగుప్ప గ్రామంలో అమరజీవి ముర్ల యర్రయ్యరెడ్డి జన్మించారు. ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీలో ఉంటూ... ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్వహించారు. అనంతరం కమ్యూనిస్ట్ పార్టీలో చీలిక అనంతరం సిపిఐ (ఎం)లో చేరి చురుకైన పాత్ర పోషించారు. భద్రాచలం నియోజకవర్గంలో పార్టీ బలమైన నిర్మాణానికి పునాదులు వేసిన నాయకులలో ముర్ల యర్రయ్య రెడ్డి ఒకరు. కాంగ్రెస్ పార్టీ నిర్బంధాలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడారు. ఫారెస్టు అధికారుల వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, తునికాకు పోరాటాలు చేసారు. ఎమర్జెన్సీ కాలంలో అజ్ఞాత జీవితం గడిపారు. సిపిఐ (ఎం) తరపున భద్రాచలం నియోజకవర్గం నుండి రెండు పర్యాయాలు (1978, 1983) ఎంఎల్ఏ గ గెలిచి శాసనసభలో ప్రాతినిత్యం వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన గళాన్ని వినిపించారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో ముర్ల యర్రయ్య రెడ్డి పాత్ర గణనీయం. నాదెండ్ల భాస్కర్ రావు, నందమూరి తారక రామారావు రాజకీయ సంక్షోభం సమయంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటంకోసం, పార్టీ నిర్ణయం మేరకు నందమూరి తారక రామారావుకి ఓటు వేయటం జరిగింది. వీఆర్ పురం, వేలేరుపాడు, చర్ల మండలాల్లో భూ పోరాటాలు నిర్వహించి వందలాది ఎకరాల భూములు ఇప్పించారు. ఆదివాసీ సమస్యల పరిష్కరానికి రాజీలేని అనేక పోరాటాలు చేసారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరానికి నిబద్ధతతో పనిచేసారు. ఓంకార్ ప్రభావంతో సీపీఎం పార్టీ లో చేరి చివర శ్వాసవరకు ఎర్ర జెండా నీడలో నిజాయితీగా జీవించారు.

జ్యోతి హై స్కూల్‌లో ముగిసిన వేసవి సైన్స్ సంబరాలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

జనవిజ్ఞాన వేదిక భద్రాద్రి జిల్లా కమిటీ అధ్వర్యంలో స్థానిక జ్యోతి ఉన్నత పాటశాలలో ఏర్పటు చేసిన వేసవి సైన్స్ శిక్షణా శిబిర ముగింపు వేడుకలు గురువారం ఘనంగా ముగిశాయి. మే 16 నుండి మే 18 తారీకు వరకు 3 రోజుల పాటు విద్యార్థులకు కిచెన్ సైన్స్, చెస్, తమసా గణితం, మ్యాజిక్, ఫీజిక్స్ ప్రయోగాలు తదితర అంశలపై రిసోర్స్ పర్సన్స్ పి.సాయి నాగరాజు, జెట్టి పద్మ అవగహన కల్పించారు. మండే ఎండలను సైతం లెక్కచేయకుండా విద్యార్థులు ఎంతో ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ మెంబర్ సాయి నాగరాజు మాట్లడుతూ...ఈ శిక్షణా శిబిరాలకు సహాయ సహకారం అందించిన జ్యోతి ఉన్నత పాఠశాల యాజమాన్యానికి, కార్యాలయ సిబ్బందికి, స్టాఫ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు.

లక్ష్యానుగుణంగా హరితహారం

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని ప్రణాళికాబద్ధంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదేశించారు. ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 2023 సంవత్సరంలో 32.477 లక్షలు, 2024 సంవత్సరంలో 31.06 మొక్కలు నాటుటకు లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు. ఇట్టి లక్ష్యాన్ని వివిధ శాఖల ద్వారా సాధనకు చర్యలు తీసుకున్నట్లు ఆయన అన్నారు. లక్ష్య సాధనకు శాఖావారి, సైట్ వారిగా కార్యాచరణ సమర్పించాలన్నారు. ఇరిగేషన్ శాఖ భూములలో ప్లాంటేషన్ పై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. బహత్ పల్లె ప్రకతి వనాల్లో మొక్కలు నాటుటకు చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యానవన శాఖచే రైతులను గుర్తించి పంట వైవిధ్యాన్ని ప్రోత్సహించాలన్నారు. గుర్తించిన బ్లాక్ ప్లాంటేషన్ చోట సంపద వనాలు ఏర్పాటుకు చర్యలు తీసుకొని ఆదాయం వచ్చేలా చూడాలన్నారు. లే



అవుట్లలో ఓపెన్ స్థలాల్లో మొక్కలు నాటాలన్నారు. సత్తుపల్లి బెటాలియన్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, జేఎన్ టియు లకు కేటాయించిన భూమిలో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటుటకు యోచన చేయాలన్నారు. క్వారీ ప్రక్రియ పూర్తయిన చోట అట్టి స్థలాల్లో మొక్కలు నాటుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రీడాప్రాంగణాల్లో ప్రహరీ చుట్టూ మొక్కలు నాటుటకు కార్యాచరణ చేయాలన్నారు. సింగరేణి గనుల్లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలన్నారు. హెూమ్ స్టెడ్ మొక్కల పంపిణీలో డిమాండ్ మేరకు మొక్కలను నర్సరీల్లో పెంచాలన్నారు. బడ్జెట్ లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ ను నర్సరీలు, నిర్వహణ, ప్లాంటేషన్, ట్రీ గార్డ్ లు, ఇతర పనుల నిమిత్తం వినియోగించాలన్నారు. పిట్టింగ్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలన్నారు. సైట్ ల జాబితా సమర్పించాలన్నారు. నర్సరీల్లో గ్యాప్ లు పూరించాలని, బ్లాక్ ప్లాంటేషన్ ల దగ్గర ఫెన్సింగ్, జంగిల్ తొలగింపు ప్రక్రియ చేపట్టాలన్నారు. ప్లాంటేషన్ ప్రక్రియ ప్రారంభానికి అన్ని సిద్ధం చేసుకోవాలని, త్వరగా ప్లాంటేషన్ చేపడితే మొక్కల మనుగడ బాగుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ మల్లీశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, జీఎం ఇండస్ట్రీస్ అజయ్ కుమార్, ఏడి మైన్స్ సంజయ్ కుమార్, జిల్లా ఇరిగేషన్ అధికారి వెంకట్రాం, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, ఎఫ్డీవో లు మంజుల, బాబు, మునిసిపల్ కమిషనర్లు సుజాత, వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై ఎంపీ రవిచంద్ర హర్షం

- సీఎం కేసీఆర్, హరీష్, పువ్వాడలకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం 23 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సంతోషం వ్యక్తం చేశారు. ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో జర్నలిస్టులకు ఇచ్చిన మాట నెరవేర్చినందుకు సీఎం కేసీఆర్, ఆ బాధ్యతను వెంటపడి నెరవేర్చిన ఆర్థిక మంత్రి హరీష్ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జర్నలిస్టులు పలు మార్లు ఇళ్ల స్థలాల సమస్యను తన దష్టికి తీసుకువచ్చారని.. సమస్య తీవ్రతను తాను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని రవిచంద్ర గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాట్ల పర్యవేక్షణకు తన ఇంట్లో బస చేసిన ఆర్థిక మంత్రి హరీష్ రావు కు ఈ సమస్య పై పదే పదే నివేదించడం జరిగిందన్నారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ విషయంలో ప్రత్యేక చొరవ కనబరిచి.. దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపినందుకు ఎంపీ రవిచంద్ర ప్రశంసించారు. ఖమ్మంలో పని చేసే జర్నలిస్టులందరికీ మంత్రి పువ్వాడ నేతృత్వంలో లబ్ధి జరుగుతుందని రవిచంద్ర తెలిపారు.

ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలి

- స్వచ్ఛంద సంస్థల సమన్వయకర్త చిత్తలూరి
- 'మేరీలైఫ్' పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సత్తుపల్లి

సమాజంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబిస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సత్తుపల్లి మండల స్వచ్ఛంద సంస్థల సమన్వయకర్త చిత్తలూరి ప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జూన్5 పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేరీలైఫ్ కార్యక్రమ పోస్టర్‌ను సత్తుపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిత్తలూరి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మేరీలైఫ్ కార్యక్రమంలో భాగంగా నీటిని ఆదా చేయడం, వర్షపు నీటిని సేకరించడం, క్లీనప్ డ్రైవ్‌లు నిర్వహించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం తదితర పర్యావరణ పరిరక్షణ చర్యలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కృష్ణకుమారి, పద్మ, భవానీ, దేవి, వైద్యశాఖ సిబ్బంది తాయమ్మ, ఉపాధ్యాయులు నరసింహారావు, లాల్‌అహ్మద్ పాల్గొన్నారు.

ఘనంగా మారెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం కారేపల్లి క్రాస్ రోడ్డులో గల మారెమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మాణిక్యారం ఎంపీటీసీ శివరాత్రి పార్వతి-అచ్చయ్య దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునుండే అలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని వివిధ రూపాల్లో దర్శనం ఇచ్చారు. అమ్మవారి బోనాలను ఎంపీటీసీ శివరాత్రి పార్వతి-అచ్చయ్య దంపతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

పర్యావరణ పరిరక్షణకు చర్యలు

- అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

పర్యావరణ పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి పేర్కొన్నారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో పర్యావరణ పరిరక్షణపై ఆమె సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగే చర్యలను ఉపక్రమించాలన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించేందుకు సామూహిక ఉద్యమ కార్యాచరణతో మిషన్ లైఫ్ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారన్నారు. మిషన్ లైఫ్ పోస్టర్స్‌ను ఆమె విడుదల చేశారు. మిషన్ లైఫ్, మన పర్యావరణాన్ని, ప్రకతి పరిరక్షణ కోసం పౌరులు, ప్రజలు సామూహికంగా చర్యలు తీసుకోవడానికి కనీసం ఒక బిలియన్ భారతీయులను చైతన్య పరచడం అనగా 80% మంది గ్రామస్తులను మరియు పట్టణవాసుల యొక్క దినచర్యలను 2028 నాటికి పర్యావరణ అనుకూలంగా మార్చాలని మిషన్ లైఫ్ లక్ష్యాలను పేర్కొన్నారు. పర్యావరణ అనుకూల చర్యల సాధన కోసం 7 కేటగిరీలలో 75 జీవిత చర్యల యొక్క సమగ్రమైన జాబితా గుర్తించబడిరదని, మిషన్ లైఫ్ పై సమగ్ర చర్యలను missionlife-moefcc.nic.in వెబ్‌సైట్ లో ఉంచబడ్డాయి అని తెలిపారు. మిషన్ లైఫ్ పై అవగాహన సదస్సులను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మరియు వివిధ ప్రాంతాలలో ముఖ్యంగా అన్ని మున్సిపాలిటీలలో మరియు మేజర్ గ్రామపంచాయతీలలో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎన్విరాల్‌మెంట్ ఇంజనీరు బి.రవీందర్, జిల్లా ఉద్యానవన శాఖాధికారి అనసూయ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.అప్పారు, జిల్లా బి.సి వెల్ఫేర్ అధికారి జ్యోతి, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి కె.సత్యనారాయణ, ఏ.డి మైన్ అండ్ జియాలజీ సంజయ్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ అజయ్‌కుమార్, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ సుజాత, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరీ, డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ వేగవంతానికి చర్యలు : కలెక్టర్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ధాన్యం, మొక్కజొన్న సేకరణలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్రాల్లో సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు కేటాయించిన రైస్ మిల్లులకు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 236 ధాన్య సేకరణ కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, ఇప్పటి వరకు 186 కేంద్రాల ద్వారా 9,743 మంది రైతుల నుండి 90,651.680 మెట్రిక్ టన్నుల ధాన్య సేకరించామని తెలిపారు. 84,667.440 మెట్రిక్ టన్నుల ధాన్యం సంబంధిత మిల్లులకు తరలించామని అన్నారు. ఇప్పటి వరకు 1,633 మంది రైతులకు రూ.19, 88, 55, 128 ల ధాన్య మొత్తం వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఆన్లైన్ నమోదులు వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. రవాణాకు వాహనాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణ ఎక్కువగా జరుగుతున్న కేంద్రాల వద్ద లారీల ఏర్పాటు చేయాలన్నారు. గన్నీ బ్యాగులు అవసరమైన చోట ముందస్తుగా అందజేయాలన్నారు. జిల్లాలో 41 మొక్కజొన్న సేకరణ కేంద్రాలను ప్రతిపాదించి, ఇప్పటికి 31 కేంద్రాలను పారంభించినట్లు తెలిపారు. 11 కొనుగోలు కేంద్రాల్లో 751 మంది రైతుల నుండి 4,623.903 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎఫ్ఏక్యూ కచ్చితంగా పాటించాలని అన్నారు. కేంద్రాల వద్ద రైతులు, హమాలీలకు నీడకు షామియానా, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, డిఆర్డీవో విద్యాచందన, డిసిఓ విజయ కుమారి, డిసిఎస్ఓ రాజేందర్, ఆర్టీవో కిషన్ రావు, డిఎంసీఎస్ సోములు, డిఎంఓ నాగరాజు, డిఎం మార్క్ ఫెడ్ సునీత, ఏడి అగ్రికల్చర్ సరిత, భారత ఆహార సంస్థ డివిజనల్ మేనేజర్ రంగ ప్రసాద్ నాయక్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మా రాజేశ్వర రావు, అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హర్షం

నవతెలంగాణ-ఖమ్మం

జిల్లా కేంద్రంలో పని చేస్తున్న జర్నలిస్టుల నివాస స్థలాలకు సంబంధించి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా కమిటీ కతజ్ఞతలు తెలియజేసింది. గురువారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో 23 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం విధితమే. ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కషి మేరకు ఈ స్థలాల కేటాయింపు జరిగిందని టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కమిటీ తెలిపింది. సుదీర్ఘకాలంగా ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న ఖమ్మం జర్నలిస్టులకు అండగా నిలబడి ఎన్ని ఒడుదొడుకులు ఎదురైనా మంత్రి అజయ్ కుమార్ పట్టువదలని విక్రమార్కునిలా జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు కోసం కషి చేశారని ఐజెయు జిల్లా కమిటీ తెలిపింది. వీలైనంత త్వరలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలను అందజేయాలని కోరుతూ విశేష కషి చేసిన మంత్రి అజయ్ కుమార్ కు ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి టియుడబ్ల్యూజె (ఐజెయు) కతజ్ఞతలు తెలిపింది. కతజ్ఞతలు తెలిపిన వారిలో టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆలస్యం అప్పారావు, జాకీర్, ప్రెస్ క్లబ్ బాధ్యులు ఉన్నారు.

ఈవీఎం గోదాం నిర్మాణం పరిశీలన

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ఈవీఎం గోదాం నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టరేట్ లోని ఐడిఓసి ఆవరణలో నిర్మించనున్న ఇవిఎం గోడౌన్ నిర్మాణ స్థలాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ గురువారం పరిశీలించారు. రూ. 2.7 కోట్ల వ్యయ అంచనాలతో గోడౌన్ నిర్మాణం జరుగనున్నట్లు ఆయన అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు భద్రతా, డిజైన్ పరంగా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీ వెంట అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఆర్ అండ్ బి ఇఇ శ్యామప్రసాద్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాంబాబు, ఏఇఇ విశ్వనాథ్, అధికారులు తదితరులు ఉన్నారు.

21న అఖిలభారత ఆదివాసీ సదస్సు

నవతెలంగాణ-ఇల్లందు

ఆదివాసీలకు అస్థిత్వ రక్షణకై, పర్యావరణ, జీవావరణ పరిరక్షణకు మే 21న విశాఖపట్నంలో జరుగుతున్న అఖిల భారత ఆదివాసి సదస్సును జయప్రదం చేయాలని ఫోరం కన్వీనింగు కమిటీ నాయకులు చింతా ఉదయ్ అన్నారు. స్దానిక కార్యాలయంలో గురువారం జరిగిన ఆదివాసి జనరల్ బాడీలో మాట్లాడుతూ తరతరాలుగా ఆర్థిక దోపిడీకి, సామాజిక అణిచివేతకు, తీవ్రమైన పేదరికం వెనుకబాటుతనానికి గురిచేశారని అన్నారు. ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం ఆదివాసీలను అడవి నుంచి గెంటివేసి, పర్యావరణ చట్టాలను నీరుగార్చి, విశాలమైన ఆటవి భూములను, సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి చూస్తున్నదని విమర్శించారు. ఇటువంటి తరుణంలో గిరిజన, ఆదివాసీలు అందరూ ఏకమై తిరుగుబాటు చేయాలని దానికై మే 21న విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం బిర్సముండా హాల్ డాబా గార్డెన్స్ నందు జరుగుతున్న అఖిలభారత ఆదివాసి సదస్సును ఆదివాసి గిరిజనులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు నాయకులు పొడుగు నర్సింహా రావు, జోగ కాంతారావు, కోటన్న, కల్తీ కోటమ్మ, శ్రీను, ఇరప రాజేష్, చింతా నర్సింహారావు, కల్తీ సుభద్ర, సంతు తదితర నాయకులు పాల్గొన్నారు.

పిట్టర్ల ట్రాన్స్ఫర్‌లను నిలిపివేయాలి

- ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్

నవతెలంగాణ-మణుగూరు



మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న పిట్టర్లను గోదావరిఖనికి బదిలీ చేయడాన్నీ నిలిపివేయాలని బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్ గురువారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల క్రితమే ఇప్పుడు ఉన్న వారంతా బదిలీపై మణుగూరు ఏరియాకి వచ్చారని అన్నారు. యాజమాన్యమే వారిని ట్రాన్స్ఫర్ చేసి మణుగూరు ఏరియాకి పంపిందని అన్నారు. మరి ఈ రోజున వారిని సర్ ప్లస్ పేరుతో ఎలా ట్రాన్స్ఫర్ చేస్తారని ఆయన ప్రశ్నించారు. సర్ ప్లస్ అయితే మేనేజ్మెంట్‌కి తెలియకుండా ట్రాన్స్ఫర్ ఎలా చేశారని అన్నారు. వారంతా ఇప్పుడు భయభ్రాంతులకు గురి అవుతున్నారని కావున ట్రాన్స్ఫర్‌ని నిలిపి మణుగూరు ఏరియాలోనే కొనసాగించాలని అన్నారు.

సింధు వైద్య ఖర్చులకు లక్ష రూపాయలు అందించిన వైఎస్ షర్మిల

నవతెలంగాణ-కూసుమంచి

మండలంలోని ధర్మతండ గ్రామానికి చెందిన జర్పుల పరశురాం కుమార్తె సింధు.. వారం రోజుల క్రితం ఎంసెట్ ఎగ్జామ్ రాసి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై సికింద్రాబాద్ యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల గురువారం ఆసుపత్రికి వెళ్లి సింధు తల్లిదండ్రులతో మాట్లాడారు. వైద్యులను కలిసి సింధు ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. కుటుంబానికి భరోసా ఇచ్చారు. మెరుగైన వైద్యం అందించాలని యశోద ఆసుపత్రి వైద్యులను కోరారు. వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయలు అందించారు. ఈ సందర్భంలో వైఎస్ఆర్ పార్టీ సభ్యులు, సింధు కుటుంబ సభ్యులు వున్నారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైన బ్రాహ్మణపల్లి హైస్కూల్ విద్యార్థి 'గుడిద ఉమ శ్రీ'

నవ తెలంగాణ- బోనకల్



ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభగల విద్యార్థులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయి ఉపకార వేతనమైన ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్నకు బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన గుడిద ఉమశ్రీ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగ్గల రామకృష్ణారావు గురువారం విలేకరులకు తెలిపారు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థినికి ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున 4 సంవత్సరాల పాటు ఉపకార వేతనం రూ. 48,000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని ఉమశ్రీని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రామకృష్ణ ఆ గ్రామ సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర, ఉప సర్పంచ్ పారుపల్లి కరుణ, ఎంపీటీసీ చేపూరి సునీత, విద్యా కమిటీ చైర్మన్ మడుపల్లి రమేష్, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

ముగిసిన సీఎం కప్ క్రీడలు

విజేతలకు ప్రశంసపత్రాలు

నవతెలంగాణ-కారేపల్లి

రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడాపోటీలు గురువారంతో ముగిశాయి. మహిళలు, పురుషులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడా అంశాల్లో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో విజేతలకు ఎంపీడీవో కే.చంద్రశేఖర్ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కల్గిన యువతి యువకులను వెలుగులోకి తేవటానాకే సీఎం కప్ నిర్వహణ జరుగుతుందన్నారు. క్రీడలను విజయవంతం చేసిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో చెరుకుమళ్ళ శ్రీనివాసరావు, కార్యదర్శి ఏకలక్ష్మి, పీఈటీలు అంజయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి ఎంపీవోగా చెరుకుమళ్ళ శ్రీనివాసరావు

నవతెలంగాణ-కారేపల్లి



కారేపల్లి మండల పంచాయితీ అధికారిగా చెరుకుమళ్ళ శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎంపీవోగా పని చేసిన వీ.రాజారావు ఖమ్మం రూరల్ మండలానికి బదిలీ కాగా ఖమ్మం రూరల్ మండల ఎంపీఓ చెరుకుమళ్ళ శ్రీనివాసరావు కారేపల్లికి వచ్చారు. జాయినింగ్ రిపోర్టును ఎంపీడీవో కే.చంద్రశేఖర్కు అందజేశారు.

గాదెపాడు బస్ సర్వీసును పునరుద్ధించాలి - సీపీఎం

నవతెలంగాణ-కారేపల్లి

ఖమ్మం – గాదెపాడును ఆర్టీసీ బస్సును పునరిద్దించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ఆర్టీసీ బస్ పునరుద్ధరణపై గురువారం ఎర్రబోడులో గ్రామస్తులతో సమావేశం జరిగింది. ఈ సమావేశం సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు వజ్జా రామారావు మాట్లాడుతూ 2 నెలలుగా ఆర్టీసీ బస్ లేక పోవటంతో 10 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆసుపత్రికి, ఇతర పనులకు ఖమ్మం వెళ్లాలంటే అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఉదయం, సాయంత్రం రెండు ట్రిప్ మాత్రమే ఆర్టీసీ వారు బస్ నడిపారన్నారు. బస్ వేళ్లలో మార్పులు చేస్తు రోజు మూడు సార్లు బస్సును నడపాలని అధికారులను కోరారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- డీసీసీబీ చైర్మన్ కూరాకుల

- కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

- జడ్పీ చైర్ పర్సన్ కమల్ రాజు

నవతెలంగాణ-బోనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే పని చేస్తుందని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కూరాకుల నాగభూషణం రైతుల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లింగాల కమల్ రాజు కోరారు. మండల పరిధిలోని పెద్దబీరవల్లి బ్రాహ్మణపల్లి, మోటమర్రి సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూరాకుల నాగభూషణం లింగాల కమల్ రాజు గురువారం ప్రారంభించారు. పెద్ద బీరవల్లి సహకార సంఘంలో పెద్ద బీరవల్లి సహకార సంఘం అధ్యక్షుడు చింతలచెరువు కోటేశ్వరరావుతో బ్రాహ్మణపల్లిలో ఆ సంఘం అధ్యక్షుడు ఏనుగు నాగేశ్వరరావులతో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వారు అన్నారు. రైతు నుంచి ప్రతి ధాన్యం, మొక్కజొన్నలను ప్రభుత్వమే ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతుల ఎవరు ప్రైవేటు వ్యాపారులను నమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని తమ ధాన్యం, మొక్కజొన్నలను అమ్ముకోవాలని కోరారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. రైతులు ప్రైవేట్ వ్యాపారులను నమ్మి నష్టపోతున్నారని అందుకోసమే మండలంలోని అన్ని సహకార సంఘాల ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పెద్ద బీరవల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసుతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైన 5,55,500 రూపాయల విలువ చేసే 16 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్దిదారులకు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘాల



సీఈఓలు చేపూరి నాగరాజు, దారెల్లి అశోక్ రైతుబంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్ రావు, పెద్ద బీరవల్లి బ్రాహ్మణపల్లి సర్పంచులు ఆళ్ల పుల్లమ్మ, జెర్రిపోతుల రవీంద్ర బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జున రావు, మోటమర్రి సొసైటీ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు, సొసైటీ సీఈవో కృష్ణారావు, డైరెక్టర్లు, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ బీఆర్ఎస్ నాయకులు రెడ్డి బోయిన ఉద్దండు, కాకాని శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, తమ్మారపు బ్రహ్మయ్య, గాదె నర్సోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

బిల్డర్స్ అసోసియేషన్ వారు పెద్ద మనసుతో మాకు సహకరించండి

అఖిలపక్షం యూనియన్ నేతలు

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఖమ్మం జిల్లా కార్యాలయంలో తాపీ వర్కర్స్ యూనియన్ల అఖిలపక్షం నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో సిఐటియు, ఏఐటియుసి, ఐ.ఎఫ్.టి.యు, ఇఫ్టూ మరియు ఇండిపెండెంట్ సంఘాల నాయకత్వం పాల్గొంది. బిల్డర్స్ అసోసియేషన్ తాపీ మేస్త్రీల సంఘాల అఖిలపక్షం తాపీ వర్కర్స్ కూలి రేట్లు ఏకపక్షంగా పెంచారని చెప్పడాన్ని తప్పుపట్టారు. రెండుసార్లు చర్చలకు పిలిచి పక్క జిల్లాలలో ఉన్న రేట్లు కనుక్కొని మన జిల్లా పరిస్థితులు బ్యారేజ్ వేసుకొని ఇరువురు ఒక నిర్ణయం తీసుకుందామని నాలుగు రోజులు సమ్మె జరగనిద్దామని చెప్పి మాకు చెప్పకుండా తొమ్మిదో



తారీఖున బిల్డర్స్ అసోసియేషన్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని 800 రూపాయల కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువ ఇవ్వమని ఎవరైనా అడ్డం వస్తే వారి మీద చర్యలు తీసుకుంటామని, ఎవరు కూడా 800 రూపాయలు కంటే ఎక్కువ ఇవ్వడానికి వీల్లేదని ఏకపక్షంగా ప్రకటన చేసింది బిల్డర్లే అని అన్నారు. ఒప్పందాన్ని ఉల్లంఘించి మొదట వారు సమావేశం ఏర్పాటు చేసుకొని వారు రేట్లు ప్రకటించిన తర్వాతే తప్పనిసరి పరిస్థితుల్లో తాపీ మేస్త్రీల అసోసియేషన్ కూర్చొని 15న రేట్లు పెంచాల్సిన అవసరం ఏర్పడ్డది. కావున బిల్డర్స్ అసోసియేషన్ వారు కూడా పెద్ద మనసు చేసుకొని ఆలోచించి వారి కూలీ రేట్లు అమలు చేయవలసిందిగా అఖిలపక్షం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో ముదాం శ్రీనివాసరావు, అమరబోయిన లింగయ్య, ఎర్ర మల్లికార్జున్, గూడ రాంబ్రహ్మం గౌడ్, సారంగి రమణ, గాదె లక్ష్మీనారాయణ, సాధు ఇజ్జగిరి, అని శెట్టి శంకరయ్య, కుమ్మరి కుంట్ల వెంకట్ నారాయణ, సుంకర వెంకటనారాయణ, పేర బోయిన వెంకన్న, గోసు పుల్లయ్య పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే రూ.4వేల నిరుద్యోగ భృతి

టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని

సత్తుపల్లిలో కాంగ్రెస్ హాథ్సేహాథ్ జోడో యాత్ర

నవతెలంగాణ-సత్తుపల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యగ యువతకు ప్రతీ నెల రూ.4వేల నిరుద్యోగ భృతిని అందజేస్తామని మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ అన్నారు. హాథ్సేహాథ్ జోడో యాత్రలో భాగంగా గురువారం సత్తుపల్లి మండలం తాళ్లమడ, తుంబూరు గ్రామాల్లో సంభానీ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నిరుద్యోగులతో సంభాని మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాదిలోనే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ప్రతీ ఏడాది జూన్ 2న జాబ్ క్యాలెండర్ విడుదల చేసి సెప్టెంబర్ 17 నాటికి నియామకాలు పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. యూత్ కమిషన్ను ఏర్పాటు చేసి రూ.10లక్షల వడ్డీలేని రుణాలు కల్పిస్తామని తెలిపారు. 18 ఏండ్లు పైబడిన యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో యువత కాంగ్రెస్కు అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి మండల అధ్యక్షులు శివా వేణు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షులు బైరెడ్డి మనోహర్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు కొరపాటి సాల్మన్రాజు, స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ కొండూరు కిరణ్, నాయకులు వేల్పుల ప్రసాద్కృష్ణ, బాబూరావు, పుల్లయ్య, చిన్నబోయిన వెంకటేశ్వరరావు, తోట రాజేష్, హలావత్ వెంకటేశ్వర్లు, శివశంకర్, దుబ్బాక చందు, పిన్నబోయిన వెంకటేశ్వరరావు, శేషగిరి, రామకృష్ణ, రవీంద్ర, నాగారాము, కంటే శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-ఎర్రుపాలెం

కేసిరెడ్డిపల్లి గ్రామం నందు కంటి వెలుగు కార్యక్రమంను ప్రారంభించి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, ఎంపీడీవో శ్రీనివాస రావు, డాక్టర్లు వీరబాబు, వెంకటేష్, గ్రామ పంచాయతీ సర్పంచ్ మొగిలి అప్పారావు, ఎంపీటీసీ షేక్ మస్తాన్వలి, ఉపసర్పంచ్ అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు, హెల్త్ అసిస్టెంట్లు వెంక టేశ్వర్రావు,వెంకటేశ్వర్ రెడ్డి, ఏఎన్ఎం స్నేహ, ఆశా కా ర్యక ర్తలు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు ప్రారంభం

నవతెలంగాణ - ఎర్రుపాలెం,

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పారిశుద్ధ్య వారోత్సవాల లో భాగంగా మండల లోని 31 గ్రామ పంచాయతీలలో రోడ్లు వెంట అపరి శుభ్రంగా ఉన్న చెత్త చెదారంను, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్ర పరచినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీ లక్ష్మి, గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి

కూసుమంచి ఏడిఏ విజయ్ చంద్ర

నవతెలంగాణ-నేలకొండపల్లి

ప్రతి రైతు తమ పొలంలో భూసార పరీక్షలను చేయించుకొని మోతాదుకు అనుగుణంగా ఎరువులను వాడుకోవాలన్నారు. గురువారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నందు దేశీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇఫ్కో కంపెనీ, వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో భూసార పరీక్ష, నమూనా సేకరణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏడీఏ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలన్నారు. ఆధునిక సాంకేతిక వ్యవసాయ సాగు విధానంలో భాగంగా లిక్విడ్ రూపంలో వచ్చిన నానో యూరియా, డిఏపి ఎరువులను పంటలపై పిచికారి చేసి వాడటం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చన్నారు. పచ్చిరొట్టను భూమిలో కలియ దున్నడం ద్వారా అధిక పోషక విలువలను పెంచుకోవచ్చన్నారు. తద్వారా అధిక పెట్టుబడులు తగ్గించుకోవడంతో పాటు భూమిలో సారం పెరిగి పంటలు ఏపుగా పెరిగేందుకు దోహదం చేస్తాయన్నారు. వ్యవసాయంలో ఎప్పటికప్పుడు వస్తున్న నూతన శాస్త్ర సాంకేతిక విధానాలను అనుసరిస్తూ పంటల సాగులో రైతులు మెలకువలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కే అరుణ, ఏఈవో దుర్గాభవాని, విలేజ్ కోఆర్డినేటర్ మైసా శంకర్, రైతు శిక్షణ కేంద్రం, ఇఫ్కో అధికారి రాఘవయ్య, దేశీ విద్యార్థులు ప్రవీణ్, రామారావు, రాధాకృష్ణ, రైతులు రామకష్ణ, సీతారాములు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.